

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 31 డిసెంబర్ 2024 | 14 పేజీలు

## కాంగ్రెస్ కేరాఫ్
# కమీషన్ల సర్కార్

- 14 శాతం కమీషన్ ఇస్తేనే పెండింగ్ బిల్లులు మంజూరవుతున్నాయి
- మాజీ సర్పంచులకు బిల్లులివ్వకుండా నిండా ముంచింది
- అల్లు అర్జున కు, రేవంత్‌కు ఎక్కడో చెడింది
- పవన్ రేవంత్‌ను ఏమన్నారో నాకు తెలియదు
- 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా దారి మళ్లించేందుకు కాంగ్రెస్ డ్రామాలాడుతోంది
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ బిల్లు మంజూరు కావాలన్నా 8 నుండి 14 శాతం కమీషన్లు దండుకుంటోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సోమవారం తాజా మాజీ సర్పంచుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు అక్కినపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బండి సంజయ్ వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ కేబినెట్‌లో కొందరు (మిగతా 2లో)



## అక్రమణకు గురైన 2 ఎకరాల
# భూమి ప్రభుత్వానికి అప్పగింత

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

-ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించిన లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఆక్రమణకు గురైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ తిరిగి ప్రభుత్వానికే అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ (మిగతా 2లో)



## ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ
# పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందిస్తున్నాము

- కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి
- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నేర నివేదిక -2024 విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ పోలీసులము ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందించుటకు అనుక్షణం పనిచేస్తున్నామని కరీంనగర్ (మిగతా 7లో)



# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్

2లో

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను
# సత్వరమే పూర్తి చేయాలి

- పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలి
- పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు..
- ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి..
- అర్హత ఉన్న వారికి నిరంతర ప్రక్రియగా ఇండ్ల మంజూరు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# కాంగ్రెస్ కేరాఫ్ కమీషన్ల సర్కార్

**(మొదటి పేజీ తరువాయి)**

నిజాయితీ మంత్రులున్నారని, వారికి ఈ విషయం ఏ మాత్రం నచ్చడం లేదన్నారు. ఈ కమీషన్లపై కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం నడుస్తోందని, ఎప్పుడైనా ఈ కమీషన్ల భాగోతం బద్దలు కావొచ్చని అన్నారు.. కమీషన్ల మోజులో పడి ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు కప్పం కడుతూ తమ సీటును కాపాడుకోవడానికే కాంగ్రెస్ పాలకులు పరిమితమయ్యారే తప్ప ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు మంజూరు కాక రాష్ట్రవ్యా ప్తంగా 12 వేలకు మాజీ సర్పంచులు రోడ్డున పడ్డా రేవంత్ రెడ్డి సర్కార్ కు చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. మాజీ సర్పంచులకు కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ అండగా నిలుస్తోందన్నారు. మాజీ సర్పంచుల పక్షాన అతి త్వరలోనే ఉద్యమిస్తామన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకత్వం ఎప్పుడు సమావేశమైనా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశం చర్చకు వస్తుంది. మాజీ సర్పంచుల ప్రజల కోసమే పనులు చేశారు. సొంత డబ్బు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులకు అండగా ఉండాలని నిర్ణయించాం. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరు. వీళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 3 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా 1.పల్లె ప్రగతి 2.రైతు



వేదిక 3. వైకుంఠ ధామం 4.డంపింగ్ యార్డ్ 5.పల్లె ప్రకృతి వనం 6.హరిత వనం 7.రెవిన్యూ ప్లాంటేషన్ 8.కమ్యూనిటీ హాల్ 9.హైమాస్ లైట్స్ 10.అంతర్గత సీసీ రోడ్లు 11.సీసీ డ్రైనేజీలు 12.మిషన్ భగీరథ 13.ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ 14.మన ఊరు..మన బడి వంటి అభివృద్ధి కార్యక్రమాలు కళ్ల ముందే కన్పిస్తున్నాయి. ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లేనని ప్రజలకు తెలుసు అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలు, జెండాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ను ఓడించడమే ధ్యేయంగా పనిచేయండి. మీరు చేసే ఉద్యమానికి బీజేపీ పూర్తి అండగా ఉంటుంది అని అన్నారు.ఢిల్లీకి పోయి కప్పం కట్టి పదవులను కాపాడుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలను ఆదుకోవాలని లేదు... 6 గ్యారంటీలను అమలు చేయాలనే ధ్యాస లేదు.రేవంత్ రెడ్డి గొప్పనాయకుడని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యానించారంటూ.... మీడియా అడిగిన ప్రశ్నకు...పవన్ కళ్యాణ్ ఏమన్నారో నాకు తెలియదు. నేను వినలేదు. నిజంగా గొప్ప నాయకుడని అని ఉంటే... ఆయనలో మరి ఏం కన్పించిందో.. 6 గ్యారంటీలను అమలు చేయలేదు. ఇచ్చిన హామీలను ఏవీ అమలు చేయలేదు? క్రైం రేటు పెరిగింది. మరి ఆయనలో గొప్ప నాయకుడు ఎట్లా కన్పించారో వారికే తెలియాలి. అల్లు సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్టై జైలుకు పోయి బెయిల్ వచ్చాడు. ఆ అంశం ముగిసింది. కానీ మళ్లీ అసెంబ్లీలో మరే సమస్య లేనట్లు ఈ అంశంపై గంటల తరబడి చర్చ జరపాల్సిన అవసరం ఏముంది? 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా దారి మళ్లించాలనే కుట్రలో భాగమే. నాకు తెలిసి రేవంత్ రెడ్డికి, అల్లు అర్జున్ కు మధ్య ఏదో చెడింది. పుష్ప 2 సినిమాకు 1700 కోట్ల రూపాయల వచ్చినయ్. పుష్ప 2 సినిమా ఇంకా స్టార్ట్ కాలేదు.. కానీ పుష్ప 3 సినిమా చూపించారు. నేనడుగుతున్నా... అల్లు అర్జున్ పై కేసును మ్రుతురాలి భర్త వాపస్ తీసుకుంటున్నట్లు ప్రకటించాడు కదా... ఇంకా దీనిపై ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు అని అన్నారు. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్ పార్టీ. ఆయనకు భారతరత్న ఎందుకు ఇవ్వలేదు? పంచ్ తీర్థ్ లను ఎందుకు ఏర్పాటు చేయలేదు? ఆయన లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తే ఓడించేందుకు ఎందుకు ప్రయత్నించింది? మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు జరపకుండా ఎందుకు అవమానించారు? నాటి ప్రధాని వీపీ సింగ్ విషయంలో ఇట్లనే అవమాని ంచింది నిజం కాదా? మన్మోహన్ సింగ్ ప్రధాని గా ఉన్నన్నాళ్లూ... సోనియాగాంధీ సూపర్ పీఎం ంగా ఉంటూ రబ్బర్ స్టాంప్ గా తయారు చేసింది నిజం కాదా? కాంగ్రెస్ తీరును చూసి మన్మోహన్ సింగ్ ఆత్మ క్షోభిస్తోంది అని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సత్వరమే పూర్తి చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ సర్వేను పకడ్బందీగా నిర్వహించి.. అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. గతంలో ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా వాటి పరిశీలనకు 623 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 80.77 శాతం సర్వే పూర్తయిందన్నారు. గ్రామాల్లో 87.04 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 55.26 శాతం సర్వే పూర్తయినట్లు వివరించారు. కరీంనగర్ లో సర్వే మరింత వేగవంతం చేయాలని, త్వరగా పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకునే ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు వారీగా పూర్తయిన సర్వే వివరాలను అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారి, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించ వచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్ రావు కు కాంపౌండ్ బో పంపిణీ చేశారు.రామగుండం నగరానికి చెందిన ధీరజ్ రావు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో ఆర్చరీ



తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 43 వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణిగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్, డి రమేష్ ,ధీరజ్ రావు తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన 2 ఎకరాల భూమి ప్రభుత్వానికి అప్పగింత

**(మొదటి పేజీ తరువాయి)**

మహజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ 2018 సంవత్సరంలో తాడూరు గ్రామ సర్వే నెంబర్ 545/1/1/3/1 లో గల 2 ఎకరాల భూమి ప్రభుత్వం తనకు కేటాయించిందని, అదే 2 ఎకరాల భూమిని మాజీ సర్పంచ్ పద్మ ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదరు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్డు పక్కన బావులను పూడ్చండి.

**- యాక్సిడెంట్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి -**

**రోడ్డు భద్రతా సేఫ్టీ సమీక్షలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లావ్యాప్తంగా అన్ని రోడ్లకు ప్రక్కనగల బావులు, ఇతర గుంత లను వెంటనే పూడ్చివేసి యాక్సిడెంట్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన పలు ప్రత్యేక చర్యలను ఉద్దేశిస్తూ రోడ్డు సేఫ్టీ అధికారులు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్పాట్ లను గుర్తించి సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాద నివారణ చర్యలు తీసుకొని ప్రమాదాలను తగ్గించాలని తెలిపారు. హైవే రోడ్లలో గాని ఆర్ అండ్ బి రోడ్డు లో ప్రమాదాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్డు గుంతలను బావులను పూర్తిస్థాయిలో పూడ్చాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో టౌన్ లో స్ట్రీట్ లైట్లు సీసీ టీవీ కెమెరాలను స్పాట్లను గుర్తించి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు బి.ఎస్. లత, ఎస్పీ అశోక్ కుమార్, %=ఉ%% అధికారులు ,రవాణా, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు తదిరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రామాలు, మండల కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఎంపీడీవోలను ఆదేశించారు.పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ, జిల్లా పరిషత్తు అభివృద్ధి పనులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయాలకు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి నెల సమీపిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశువైద్యశాలలు, మండల రిసోర్స్ కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన భవనాలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఇంతకుముందే కేటాయించిన నిధులను వినియోగించు కోవాలని తెలిపారు. మండల కేంద్రాల్లోని సంపద వనాల ఎదుగుదలపై దృష్టి సారించాలన్నారు.కొత్త గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, అవసరమైన పాత భవనాలకు మరమ్మతులు వంటివి వెంటనే పూర్తి చేయించాలని, అభివృద్ధి పనులు పూర్తిచేసి జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకోవాలని అన్నారు.రానున్న వేసవిలో మంచినీటి సరఫరా కోసం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మరమ్మతులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను మాత్రమే గుర్తించాలని అన్నారు. సర్వే వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏఈలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల


# ఫీజు రియంబర్స్‌మెంటు నిధులు విడుదలకు కృషి

## - నిరుద్యోగ యువతకు అండగా ఉంటా
## - ఎల్లారెడ్డి పేట్ మండలంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృతం ప్రచారం

**సూర్య ఎల్లారెడ్డిపేట్**

ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంటు బకాయిల విడుదల కు కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ఎల్లారెడ్డి మండలంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులకు కనీస వేతనం అమలుకై కృషి చేస్తానని వెల్లడించారు.ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్న వారి సంక్షేమం కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారికి అండగా ఉంటానని తెలిపారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు



ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని స్పష్టం చేశారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలోపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు. గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లోపర్యటించానని.చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని అన్నారు.



# బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలుపరచాలి

## - రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**

వేములవాడ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సోమవారం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులవృత్తుల వారికి ఆర్థిక చేయూతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకు బీసీ కులవృత్తులు అంతరించి పోతున్నందున జీవనోపాధి కష్టంగా మారిందని, కులాల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలవారికి ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అట్టి కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల సంక్షేమం కొరకు గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగిస్తూ, ఇటీవల బీసీ కమీషన్



జిల్లాల వారీగా పర్యటించిన సందర్భంగా బీసీ సంఘాల వారు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి, వాటన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని, బీసీలు సీట్లు అడిగే స్థాయి నుండి,సీట్లు ఇచ్చే స్థాయికి ఎదుగాలని సూచించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను అమలుచేయాలని, రాష్ట్ర జనాభాలో 50 శాతం పైబడిన బీసీ కులాలను విస్మరించవద్దని, బీసీ జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తానన్న విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, స్పష్టత ఇచ్చిన తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నూతన సంవత్సరములో బీసీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు శుభవార్తలు తెలియజేయాలని ఆశిస్తూ, పలువురికి బీసీ సాధికారిత సంఘం పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘ కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు, ఇల్లందుల వెంకటేష్ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీలలో వాణి నికేతన్ విద్యార్థుల ప్రతిభ

## - రాష్ట్రస్థాయి పోటీలకు రక్షిత్ రెడ్డి ఎంపిక

**సూర్య, ఇల్లంతకుంట**




మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ విద్యార్థులు అబాకస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కరీంనగర్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో బొమ్మకంటి రక్షిత్ రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తీగల అవంతిక, మామిడి అరవింద్, కూనబోయిన అద్వైత్, పిల్లి జాహ్నవిలు తమ తమ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు అందుకున్నారు. హాసిత్, అమూల్య, వాత్సల్య, సల్మాన్, సహస్ర, అనురాగ్ రెడ్డి, శ్రీనిత, సమన్విత శ్రీ, సాత్విక, ఆరుష్, అర్జున్, అద్విత్, అయేషా తస్లీమ్, మనుష్‌లు ప్రశంసా పత్రాలు పొందారు. పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, అబాకస్ ఉపాధ్యాయులు తీగల రమేష్, మామిండ్ల రాజు, కొడిముంజ సుమంగళి, ఈదుల రాజులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## - డిసెంబర్ 31న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్
## - ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్

**సూర్య గంభీరావుపేట**




డిసెంబర్ 31న స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టనున్నట్లు ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపారు. మండలంలో డిసెంబర్ 31 వేడుకలను పోలీసుల సూచనల మేరకు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేశామని డిసెంబర్ 31న సాయంత్రం నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని మైనర్లకి బైక్‌లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఇట్టి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైలెన్సర్లు తీసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేయడం అధిక వేగంతో వాహనాలు నడపడం త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదని రోడ్లపై టపాసులు కాల్చుతూ మైకులు డిజె సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజేలను నిషేధించామని ఎవరైనా డీజేలు వాడితే సీజ్ జ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

## - సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలందరూ సంతోషంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రజలు మద్యం తాగి ఎవరు కూడా రోడ్ల మీదికి రావద్దన్న ఆయన, తమతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం, అతిగా శబ్దాలు వచ్చే సైలెన్సర్లతో హంగామా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి పటిష్ట బందోబస్తు ఉంటుందని, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని ఆయన వెల్లడించారు. రాత్రి 12 గంటలలోపే డిజె సౌండ్స్ ఆపేయాలనీ లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. వైన్స్‌లు, బార్లు వారికి ఇచ్చిన సమయంలోపే మూసివేయాలని,పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించి నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. సిరిసిల్ల పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా సీఐ కృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి

## - బాధితులకు ఎల్వోసిల మంజూరు

**సూర్య వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స నిమిత్తం వైద్య ఖర్చులకు ప్రభుత్వ సాయం అందించాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరారు. దీంతో ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా ఆదేశించారు. అందుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. వేములవాడ పట్టణానికి చెందిన పి సంతోష్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షలు, పి.పోచవ్వకు 3 లక్షలు, జి.రాజయ్య 1 లక్ష 75 వెలు, కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన వి శ్రీనివాస్‌కు 2 లక్ష 50 వేలు, తంగలపల్లి మండల కేంద్రనికి చెందిన పి కృష్ణ కు 1 లక్ష, తాడురు గ్రామానికి చెందిన బి శిరీష కు 2,50,000 రూపాయలు మంజూరి చేయించారు. కాగా, అత్యవసర చికిత్స నిమిత్తం డబ్బులు మంజూరు చేపించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# సనుగుల పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాధికారి వినయ కుమార్ ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఆద్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిడ్ లైన్ పరీక్షలు నిర్వహించి ఫలితాలను నమోదు చేయాలని అపార్ నమోదును వేగవంతం చేయాలని పాఠశాల రికార్డులను సరీగ నిర్వహించాలని మద్యాహ్న భోజనం పరిశుభ్రంగా సక్రమంగా పిల్లలకు అందించాలని ప్రతి తరగతి నుండి ఇద్దరు పిల్లలని మిడ్-డె-మీల్స్ వారియర్స్‌ని ఏర్పాటు చేసుకుని భోజన పరిశుభ్రతని రుచిని తెలుసుకునేలా బాద్యతలను ఇవ్వాలని వంటగదులను వంట సామాగ్రిని ప్రతిరోజు శుభ్రపరచుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి హరిష్మా మాదవి నవ్యలు ఉన్నారు.

# కటకం మృత్యుంజయంను కలిసిన నరేందర్ రెడ్డి

**సూర్య గంభీరావుపేట**



కరీంనగర్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి సోమవారం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయంను మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ని సంప్రదించవచ్చుని అన్నారు.పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి,పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షనిస్ట్‌గా ప్రతి దరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్‌లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్‌లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్‌కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఎస్పీ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మథరావు, గీత, మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని చైతన్య పబ్లిక్ స్కూల్ 1996-97 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించుకున్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి గడ్డం సుశాంత్ రెడ్డి ఇటీవల అమెరికా నుండి తిరిగి వచ్చి 28 సంవత్సరాల తర్వాత 2024 డిసెంబర్ 30న చైతన్య హైస్కూల్ 1996 బ్యాచ్ పాఠశాల మిత్రులందరితో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. దీనితో పాఠశాలనే వేదికగా కార్యక్రమాన్ని నిర్వహించుకొని ఆ పాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ గంగారెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. వారితో పాటు కేరళ ఉపాధ్యాయులు రవికుమార్, కరుణాకర్, వరలక్ష్మి, ప్రభాకరన్, మధుసూధన్, పాఠశాల స్థానిక ఉపాధ్యాయులు 28 ఏళ్ల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**సూర్య-కోరుట్ల**



నూతన సంవత్సర వేడుకలలో భాగంగా డిసెంబర్ 31న వేడుక లలో పాల్గొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాంటి వారిపై చర్యలు తప్పవని కోరుట్ల సీఐ సురేష్ బాబు హెచ్చరించారు. సోమ వారం పోలీస్ స్టేషన్‌లో ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో రౌడీ మేళను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, మద్యం సేవించి రోడ్లపై కేకులు కట్ చేయడం, బాణ సంచాలు పేల్చినట్లయితే వారిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఇప్పటికే రౌడీషీటర్లుగా పేరు నమోదు చేయడం వలన వారు ఇక నుండి ఏదైనా గొడవలో పాల్గొన్నట్లయితే వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన సంవత్సరము నుండి మీరు మంచి ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే వారిని మేము గుర్తించి వారిపై ఉన్న రౌడీ షీటర్లను తొలగించ దానికి మా పై అధికారులకు సిఫార్సు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు - బీర్పూర్ ఎస్సై కుమారస్వామి**

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని గ్రామాల ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలను డిసెంబర్ 31 వ రోజు వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై కుమారస్వామి తెలియజేశారు. నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి చట్టాలను అతిక్రమించకుండా వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. మండలంలో గ్రామాలలో అడుగడుగునా డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని ముఖ్యంగా యువత చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులకు పాల్పడితే వారి పైన రౌడీషీట్ ఓపెన్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రహదారుల పైన కేకులు కట్ చేయడం బాణాసంచా కాల్చడము, డీజేలు, అధిక సౌండ్ వచ్చే మ్యూజిక్ సిస్టం లాంటి వాటిని ఉపయోగించడము నిషేధం అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఒక్క రోజుతో జీవితం ఏం ముగిసిపోదని అనవసరంగా హద్దు మీరి ప్రవర్తించవద్దని సంవత్సరం మొత్తం లాగే ఈరోజు కూడా ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకోవాలని మండల ప్రజలందరికీ ముందస్తుగా బీర్పూర్ పోలీసుల తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎస్ఐ కుమారస్వామి తెలియజేశారు.

## న్యాయవాది మ్యాన మహేష్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది, సామాజిక సేవకుడు మ్యాన మహేష్ కుమార్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈనెల 28న సికింద్రాబాద్‌లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అకాడమీ, స్ఫూర్తి సకల కళా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రముఖులచే గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. మ్యాన మహేష్ కుమార్ "ప్రేరణ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని నిర్వాహకుడు ఆకు ల రమేష్ తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా, రాష్ట్ర యువజన సంఘాల సమైక్య అధ్యక్షులుగా, జగిత్యాల జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజ మాన్యాల సంఘం అధ్యక్షులుగా ఏబీవీపీ, బిజేవైయమ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీజేపీ నిర్మల్, మంచిర్యాల జిల్లాల ఇంచార్జిగా పనిచేసి సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకుగాను గౌరవ డాక్టరేట్‌ను మ్యాన మహేష్ కుమార్‌కు అందజే యడం జరిగిందని ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న మ్యాన్ మహేష్ కుమార్‌ను న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు, సన్నిహితులు అభినందించారు.

## కన్నవాళ్లను గెంటేసిన కొడుకు

**- ఆర్డీవోను ఆశ్రయించిన వృద్ధ తల్లిదండ్రులు, కేసు నమోదు**

**సూర్య జగిత్యాల**



కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్నవారిని వదిలించుకుంటున్నారు. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు జేరిపోతుల అంజయ్య(72), వజ్రమ్మ (70)లను వారు అప్పులు చేసి కట్టిన ఇంటిలో నుంచి చిన్న కొడుకు శ్రీరామ్ గెంటి వేశాడని, బలవంతంగా వారు నివసిస్తున్న ఇంటిని చిన్న కొడుకు తన పేరిట మార్పు చేయించుకున్నాడని, ఎలాంటి పోషణ ఖర్చులు ఇవ్వడం లేదని జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సీనియర్ సిటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు.ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.తాము తమ చిన్న కొడుకు కోసం అప్పు తెచ్చిన రూ.5 లక్షల 90 వెయ్యిలు సైతం అతను కట్టడం లేదని, చిన్న కొడుకు,కోడలు తరుచుగా హింసలకు గురిచేసున్నారని ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ధీంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4 (1),సెక్షన్ 24ల కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ సభ్యుడు వేల్ముల ప్రకాష్ రావు, సంరక్షణ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజలు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు నూతన సంవత్సరంలో ప్రవర్తనను మార్చుకోవాలి

**- సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి**



రౌడీ షీటర్లు నూతన సంవత్సరం 2025లో తమ ప్రవర్తనను మార్చుకొని మంచి ప్రవర్తనతో ఉంటే ఉన్నతాధికారులకు సిఫా ర్సులు చేసి వారిపై ఉన్న రౌడీషీట్లు తొలగిస్తామని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్ల పై కేక్‌లు కట్ చేస్తూ హంగామా చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం సేవించి రోడ్లపై తిరిగితే ఏవైనా అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీటర్‌లుగా ఉన్నవా రిపై పీడీ యాక్ట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి విక్ర యించిన సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెట్ పల్లి ఎస్సై పబ్బా కిరణ్ కుమార్, మల్లాపూర్ ఎస్సై రాజు, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌లు ఉన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామానికి చెందిన పెద్ది సుమలత అనే వివాహిత అనారోగ్యంతో మృతిచెందగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మాజి సర్పంచ్ బేతి పూర్ణచందర్ రెడ్డి ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎస్ ఐ దత్తాద్రి**

**సూర్య సారంగాపూర్**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలోని ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సారంగాపూర్ ఎస్ ఐ దత్తాద్రి పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రాత్రివేళ వాహన తనిఖీలు ఉంటాయని మద్యం తాగి నడిపే వారిపట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించినట్లు తెలిపారు. రాత్రి 12 గంటల లోపు వేడుకలు పూర్తి చేసుకోవాలని టపాసులు గాని మైకులు డిజె సౌండ్ సిస్టం పెట్టవద్దని ఈ సందర్భంగా మండల ప్రజలకు సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేసి సామాన్యులకు ఇబ్బందులు కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా ఎస్సై దత్తాద్రి హెచ్చరించారు. ఇళ్లలోనే ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అలాకాకుండా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన 100కు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు సూచించారు.

# 617 మంది రైతులకు 'చేతి' కందని రుణమాఫీ

## - లిస్టులో పేర్లున్నాయి - టెక్నికల్ ప్రాబ్లంతో నిలుపుదల
## - బ్యాంకు చుట్టూ తిరుగుతున్న రైతులు - పట్టించుకునే నాథుడే కరువయ్యారు?

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొందరు రైతులకు అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారు. దీనిలో భాగంగా ఇప్పటికే నాలుగో విడతల రుణమాఫీ లిస్ట్ వచ్చింది. పలువురు రైతులకు రుణమాఫీ జరిగింది. తిరిగి రుణాలు కూడా తీసుకున్నారు. కాగా పెద్దపల్లి జిల్లాలో పలు బ్యాంకులలో మొదటి, ఇతర లిస్టులలో పేర్లు వచ్చాక, రైతులకు ఇప్పటికి రుణమాఫీ అందలేదు. పలు బ్యాంకులో సుమారు 617 మంది రైతులకు రుణమాఫీ పేపర్ల మీద పేరు వచ్చినప్పటికీ, అకౌంట్ లో జమ కాలేదు. లిస్టులో రుణమాఫీ వచ్చిన రైతులకు సంబంధించి అకౌంట్‌లు క్లోజ్ అవ్వడంతో, రుణమాఫీ డబ్బులు వెనుకకు వెళ్లినట్లు తెలిసింది. సదర్ బ్యాంక్ లలో అధికారులు అకౌంట్‌ను క్లోజ్ చేశాడా! అవే



క్లోజ్ అయ్యాయా! రైతులు క్లోజ్ చేసుకున్నారా! అనే విషయంలో ఎలాంటి క్లారిటీ లేదు. కొందరు రైతులు గత ఆరు నెలలుగా చెప్పులు అరిగేలా సదరు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రేపు, మాపు అంటూ అధికారులు దాట వేస్తున్నారు. వ్యవసాయ అధికారులను అడిగితే మా దగ్గర ఎలాంటి పొరపాటు జరగలేదని సమాధానం చెబుతున్నారు. తిరిగి ప్రభుత్వానికి వెళ్ళిన రుణమాఫీ ఎప్పుడు వస్తుందో తెలియదని, తిరిగి రుణం తీసుకోండి అని అధికారులు పేర్కొంటున్నారు. పాతదే రుణమాఫీ కాలేదు, తిరిగి రుణం తీసుకుంటే పాత, కొత్తది కలిపి రెండింటికి వడ్డీ ఎందుకు చెల్లిస్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణం ఉండగా, తిరిగి రుణం ఇవ్వని, ఇవ్వమని చెప్పే అధికారులు, తిరిగి ఎలా రుణం ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన తోట శంకర్ ఫిర్యాదు చేశారు. తన భార్య పేరు మీద రూ.75 వేలు రుణమాఫీ జరిగిందని తెలిపారు. మొదటి విడత లిస్ట్ లో పేరు వచ్చినప్పటి నుండి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నాడని తెలిపారు. తనకు సహకరించే వారు ఎవరు లేరని తెలిపారు. ఈ విషయంపై ప్రజావాణిలో ఉన్న జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డిని వివరణ కోరగా ఇలాంటి రైతుల లిస్ట్‌ను ప్రభుత్వానికి నివేదిక పంపించామని తెలిపారు.

# అక్రమ పట్టాను రద్దుచేసి నా భూమి నాకు ఇప్పించండి

## - విలేకరులతో మొరపెట్టుకున్న బాధిత రైతు రాములు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

గత 10 సంవత్సరాల క్రితం తనకు అమ్మిన భూమిని యజమాని వేనిశెట్టి రమేష్ ఇతరులకు అక్రమంగా పట్టా చేశారని తన భూమిని తనకే ఇప్పించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఇనుగాల రాములు విలేకరులతో మొరపెట్టుకున్నాడు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఇనుగాల రాములు సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఇనుగాల రాములు గత పది సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన వేనిశెట్టి రమేష్ వద్ద సర్వే నంబర్ 169/ABC, 167/A, A/1 సర్వే నంబర్లో 3.36 గుంటలు భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఎన్ని మార్లు యజమాని వేనిశెట్టి రమేష్ వద్దకు వెళ్లిన ఇప్పటివరకు తన



పేరు మీద పట్టా చేయలేదని రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వేరే వారి పేరు మీద పట్టా చేయడానికి యజమాని రమేష్ స్లాట్ బుక్ చేయగా ఆట్టి స్లాట్ ను రద్దు చేయాలని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ తో పాటు కలెక్టర్ వద్దకు వెళ్లి స్లాట్ ను క్యాన్సల్ చేయాలని వినతి పత్రం అందించానని తెలిపాడు. మోకాపై మీరే ఉన్నారు కాబట్టి మీకే చెందుతుందని అధికారులు తెలిపినట్లు రాములు తెలిపారు. కానీ ఇటీవల వేరే వారి పేరు మీద యజమాని వెనిశెట్టి రమేష్ 2 ఎకరాల 9 గుంటలు అక్రమంగా పట్టా చేసినట్లు రాములు లబో దిబో మన్నాడు. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులను కలవగా జిల్లా అధికారులని కలవాలని దీనిపై మాకు తెలియదని తోచిపుచ్చుతున్నారని బాధితుడు రాములు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే అక్రమ పట్ట రద్దుచేసి తనపై పట్టా చేయాలని పత్రికా ముఖంగా రాములు వేడుకున్నాడు. ఈ సమావేశంలో నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్, అంబేద్కర్ మండల సంఘం అధ్యక్షులు పాల రాజేశం, నాయకులు ఇనుగాల రాజయ్య, శనిగరపు రామస్వామి, పాల శంకర్, పాల మధునయ్య, సతీష్, శంకర్,సారయ్య తదితరులు ఉన్నారు.

# ధర్మారం ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఎంట్రెన్స్ షెడ్యూల్ విడుదల

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి కొరకు, మిగిలి ఉన్న 7వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల పాఠశాల ప్రవేశాలకు సంబంధించి తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్ష కాల నిర్ణయ పట్టికను తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ హైదరాబాద్ వారు విడుదల చేశారని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా సువిశాల వాతావరణంలో, ఉన్నత అర్హత, అనుభవం కల్గిన అధ్యాపక బృందంతో,పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల విద్య జ్ఞానాన్ని అభివృద్ధి పరిచే సైన్సు, గణిత, సాంఘీక రాష్ట స్థాయి ఆవిష్కరణలు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కల్చరల్ కార్యక్రమాలు, విద్యార్థి ఆరోగ్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే రాష్ట్ర, జాతీయ క్రీడలు పల్గొనేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దుట,ఇలా ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థుల సర్వతతోకాభివృద్ధికి తోడ్పడే ఎన్నో కార్యక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తును మార్గనిర్దేశం చేసే ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం జనవరి 06 వ తేది నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్లైన్‌లో అప్లయ్ చేసుకోవాలని, అన్ని తరగతులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 వ తేదీన ఉంటుందని కావున ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం telnaganams.cgg.gov.in గవర్నమెంట్ వెబ్ సైట్ ద్వారా అర్హత గల ధర్మారం మండల విద్యార్థిని విద్యార్థులు అప్లయ్ చేసుకోవాలని ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు.

# రోజుకు 50 ఇండ్లు తగ్గకుండా సర్వే చేయాలి

## - 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి
## - ఎంపీడీఓ బధ్రి శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి రోజుకు 50 ఇండ్లు తగ్గకుండా సర్వే చేయాలని రామగిరి ఎంపిడివో బధ్రి శైలజ రాణి అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లు సర్వేను ఎంపిడివో బధ్రి శైలజ రాణి



ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. అలాగే సర్వే జరుగుతున్న క్రమంలోనే 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వేను ఉదయం 7.00గంటలకే ప్రారంభించాలని తెలిపారు. ఇట్టి సర్వేను అతి ముఖ్యమైనదిగా భావించి గడువు తేదీలోగా పూర్తి చేయాలని సర్వే పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి సెలవులు ఉండవని ఆదేశించారు. తదనంతరం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని ఆదేశించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ డి. వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన టి.రమాదేవి జూలపల్లి మండలం వడ్కాపురం గ్రామంలోని తమ తండ్రి గారి భూములు కబ్జాకు గురయ్యాయని, వీటి విషయమై మండల ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న పాస్ పుస్తకం రాలేదని, తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జూలపల్లి తాసిల్దార్‌కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని మండలం అడవి నాగపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి గుట్టయ్య తన తండ్రి పంట పొలాల కాసరి ఉద్యోగం వారసత్వంగా తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అర్హతలను పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన లివ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ ఎన్.జి.ఓ భవన నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్ర స్థాయి సీనియర్ నెట్ బాల్ పోటీలకు పాలకుర్తి మండలం కన్నాలలోని జీడి నగర్ యూనివర్సల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక అయ్యారు. సీనియర్ నెట్ బాల్ పోటీలలో యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైన మహబూబ్ నగర్‌లో ఈ నెల 31 నుంచి 2 తేదీల్లో జరిగే సీనియర్ నెట్ బాల్ పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు ఎన్.ఆదిత్య వర్మ, ఎండి.అల్తాఫ్, ఏ. శ్రీచరణ్ చారిలు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులను అభినందించారు.

# ఓడేడులో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య ముత్తారం**




ఓడేడులో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన ఎంపిడిఓ సురేష్. సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దని ఎంపీడీఓ సురేష్ అన్నారు. సోమవారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కులవివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాల, వర్గాల ప్రజలు సోదర భావంతో మెలగాలని, సమాజంలో కుల వివక్షను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

# కాల్వ మరమ్మతులకు నిధులు లేవన్న అధికారులు

## - కాకతీయ ఉపకాల్వకు రైతుల శ్రమదానం

సూర్య-మానకొండూర్

మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి గ్రామంలో గల కాకతీయ ఉపకాల్వకు రైతులు సోమవారం శ్రమధానం చేశారు. కాకతీయ కాల్వ నుంచి డిబిఎం 3 ఉపకాల్వ ద్వారా మండలం లోని ముంజంపల్లి, మానకొండూర్, శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి గ్రామాలకు చెందిన 613 ఎకరాల ఆయ కట్టుకు సాగు నీరు అందిస్తుంది. కాగా ముంజంపల్లి గ్రామం నుంచి వెల్లుతున్న డిబిఎం 3 ఉపకాల్వ ఓ వ్యవసాయ బావి వద్ద పూర్తిగా చెడిపోయి నీరంత వృధాగా పోవడంతో చివరి ఆయకట్టుకు నీటి సరఫరా ఆగిపోయిం ది. కాల్వ మరమ్మత్తు పనులు చేపట్టాలని సంబందిత అదికారులకు ఎన్నిసార్లు రైతులు మొరపెట్టుకున్నారు. కానీ అధికారులు పనుల



మరమ్మత్తులు చేయడానికి ఒక్క రూపాయి కూడా తమ వద్ద నిధులు లేవని చేతులు ఎత్తడంతో రైతులు ఆందోళన చెందారు. అధికారులు అలా చెప్పేసరికి ఇంకా చేసేదేమీ లేక మానకొండూర్, శ్రీనివాస్ నగర్ గ్రామాలకు చెందిన రైతులు ఏకమై జేసిబి సహాయంతో చెడిపోయిన కాల్వ ప్రదేశంలో సుమారు 300 ఇసుక సంచుల ద్వారా 80 ఫీట్ల వరకు నెట్టు కొట్టారు. దీంతో ఈ పసలుకు నీరు అందుతున్న ఖరీఫ్ సాగుకు మాత్రం నీటి సరఫరా అయ్యేది అనుమానమేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాల్వకు మరమ్మత్తు పనులు చేసుకుంటున్న ఎస్సారెస్పీ అదికారులు ఎవ్వరు కూడా అటువైపు రాలేదని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాల్వలో చెత్తా చెదారం పేరుకపోయి నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడి చివరి ఆయకట్టు నీరు అందేది అనుమానమేనని రైతులు వాపో యారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ చొరువ తీసుకొని కాల్వ మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ శ్రమదానంలో మాజీ జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్ గౌడ్, సయ్యద్ సిరాజోద్దీన్, సయ్యద్ సాజిద్, బాషబోయిన సంపత్, రమేశ్, సంపత్, లాలయ్య తో పాటు 15 మంది రైతులు పాల్గొన్నారు.

## వాలీబాల్, కబడ్డి విజేతలుగా మల్లారెడ్డిపల్లి

సూర్య, వీణవంక



నెహ్రూ యువ కేంద్ర యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డి, వాలీబాల్ సుమారు 15 టీములు పాల్గొ న్నాయి. ఇందులో వాలీబాల్, కబడ్డి మల్లారెడ్డిపల్లి విజేతలుగా నిలిచారు. వాలీబాల్ రెండవ బహుమతిగా వీణవంక, కబడ్డీ రెండవ బహుమతిగా చల్లూరు నిల్చాయి. ఈ బహుమతు లను జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు చేతుల మీదుగా బహుమతులు, మెడల్స్, ప్రశాంత పత్రాలు అందజేశారు. జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కన్నా రమేష్ మాట్లాడుతూ యువత క్రీడా ప్రాంగణంలో తమ సమయాన్ని ఎక్కువగా వెచ్చించి వారి జీవితానికి బాటలు వేసుకోవాలని, క్రీడలు మాన సిక ఉల్లాసాన్ని కలగజేసా యని, ఒత్తిడి నుంచి దూరం చేస్తాయని, మంచి వ్యాయామంగా కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కర్రె నాని యాదవ్, తిరుపతి, పెద్దలు, శంకర్, నరేష్, కిరణ్, కుమార్, సురేష్, ప్రశాంత్, రాము, అనిల్, గణేష్, రాజు, మురళి, వివిధ గ్రామాల క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి కిరణ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మాదిగల ఐక్య సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాము లు సోమవారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల అనిల్, ఉపాధ్యక్షులు ఎర్ర ఎల్లయ్య, దాసరపు రామచందర్, కార్యదర్శి బోయినపల్లి చంద్రయ్య, ప్రచార కార్యదర్శి బత్తుల సమ్మయ్య కార్యవర్గ సభ్యులుగా గురుకుంట్ల మధుకర్, కొలిపాక కొండయ్య, గౌరవ సలహాదారుగా వేల్పుల రత్నం, జిల్లా ఇంచార్జ్ రామ్ రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అందులో ప్రధాన భాగస్వామ్యం మాదిగ సామాజిక వర్గం ఉంటుందన్నారు. కానీ మాదిగ జాతిని అభివృద్ధి చేయడంలో పార్టీలు వెనుకబడేశాయని అన్నారు. గ్రామంలో ఏ జిల్లాలో చూసిన మాదిగ సామాజిక వర్గం వారే అత్యంత పేదరికంలో ఉన్నారని మనం ప్రభుత్వాల ద్వారా మన జాతి అభివృద్ధి చెందాలంటే ఏ పార్టీలో ఉన్న, ఏ సంఘంలో పనిచేసిన సామాజికంగా, ఆర్థికంగా మాదిగ, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందాలంటే ఐక్యంగా కలిసికట్టుగా ముందుకు పోవాలన్నారు.

## ప్లంబర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్య కొత్తపల్లి



చింతకుంట గ్రామ ప్లంబర్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సోమవారం నిర్వహించిన సభ్యుల ఎన్నికలలో అద్యక్షులుగా మెరుగు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు చిలుములప్రభాకర్, మేకస్వామి, ప్రదాన కార్యదర్శి గజ్జెలమురళి, జాయింట్ సెక్రటరీ జె.దేవరాజు, క్యాషియర్ మెరుగుశ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు దొబ్బల శ్రవణ్, బెజ్జెంకి కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన మేరుగు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్లంబర్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడుతూ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు సరస్వతి విద్యార్థి ఎంపిక

సూర్య గంగాధర



కరీంనగర్లోని ఓ ఫంక్షన్ హాలులో విశ్వం ఎడ్యుటెక్ ఆదివారం నిర్వహిం చిన జోనల్ లెవల్ అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో రాష్ట్రస్థాయికి గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన సరస్వతి హైస్కూల్ విద్యార్థి మిట్టపెల్లి సాందీప కృష్ణ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్ తెలిపారు. సీనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి చాంపియన్ ట్రోఫీ గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు, కొండబత్తిని రితేష్ కన్సోలేషన్ బహుమతిని గెలుచుకొన్నాడన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మిట్టపల్లి మాధవితో కలిసి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా అన్ని ప్రతిభా పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇస్తున్నా మన్నారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో అబాకస్ వేదిక్ మ్యాథ్స్‌లో ప్రతిభ కనబరిచి ఎంపికైనందుకు పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఎలబోతారం ప్రభుత్వ ఉపాధ్యాయినికి మాసం సీమకి డాక్టరేట్ అవార్డు పురస్కారం

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ రూరల్ మండలం ప్రాథమి కొన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపా ధ్యాయినిగా పనిచేస్తున్న మాసం సీమ ఉపాధ్యాయ వృత్తిలో 20 సంవత్సరా లు చేసిన సేవకు గుర్తింపుగా, తెలుగు భాషలో, సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి చేయూతగా డేస్ప్రింగ్ ఇంటర్నే షనల్ యూనివర్సిటీ (DIU)USA వారి ద్వారా డాక్టరేట్ పురస్కారం పొం దడం జరిగిందని MPUPS ఎలబోతారం ప్రధానోపాధ్యాయులు విద్యా సాగర్, ఉపాధ్యాయినీలు వైష్ణవి, రమాదేవి, రమాదేవి, రమ, బంధువులు, కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## మధురానగర్ నుండి శబరిమలై బయల్దేరిన అయ్యప్ప స్వాములు

సూర్య గంగాధర



గంగాధర మండలం మధురానగర్ లో సీతారామచంద్రస్వామి ఆల యంలో ప్రసాద్ గురుస్వామి ఆధ్వ ర్యంలో శ్రీనివాస్ గురుస్వామి తో ఇరుముడి కట్టుకొని సోమవారం శబరి మలై బయల్దేరి నట్లు తెలిపారు. ఆనంద్ గిరి సుందర ధర్మశాస్త్ర ఆలయం దర్శనము చేసుకొని బిక్ష చేసి శబరి యాత్ర ప్రారంభం చేసినట్లు పేర్కొ న్నారు. కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘీక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు

సూర్య తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గల జెడ్పిహెచ్ఎస్ ఎల్ఎండి కాలనిలో తెలంగాణ సాంఘీక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో ప్రతిభ పాటవ పోటీలు ఫోరమ్ బాధ్యులు ముంతాజ్ ఫాతిమా, శివ కుమార్ ఆధ్వర్యం నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమానికి ఎంఈఓ శ్రీ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్ హాజరై గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రదానం చేసి అభినందించారు. జెపి. హెచ్. ఎస్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి బి. విష్ణుష్, ఎన్. సాత్విక్, టీ. శ్రీనిధి కేజీబీవీ పాఠశాల నుండి ఎం. అస్మిత, సి హెచ్. నక్షత్ర,



తెలుగు మీడియం నుండి డి.వైష్ణవి,జి. సంధ్య గెలుపొందారు. ఈ కార్యక్రమం లో మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు ప్రారంభోత్సవం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని 7వ వార్డులో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక సోమవారం కొబ్బ రికాయ కొట్టి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, కౌన్సిలర్లు తోట రాజేంద్ర ప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, ప్రతాప తిరుమల్ రెడ్డి, గంగిశెట్టి రాజు, కొలిపాక అజయ్, వినయ్ పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని ఎంజెపి పాఠశాల విద్యార్థులు సోమవారం క్షేత్ర పర్యటనలో భాగంగా పట్టణ శివారులోని నాగార్జున డైరీ, నాగార్జున సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి డైరీ డైరెక్టర్ పి. గణేష్ రావు, ఏజీఎం సుధాకర్, మేనేజర్ శ్రీనివాస్ లు పిల్లలకు పాల పదార్థాలను తయారు చేసే విధానం, సీడ్ ప్రాసెసింగ్ గురించి వివ రించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు అకినపెల్లి ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ గణిత పోటీలకు వోవెల్స్ స్కూల్ విద్యార్థులు

సూర్య కరీంనగర్ టౌన్




విశ్వం ఎడ్యు టెక్ సంస్థ అబాకస్ జోనల్ స్థాయి పోటీలను ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వ హించారు. జిల్లాకు చెందిన సుమారు 70 పాఠశాలలకు చెందిన విద్యార్థు లు పాల్గొన్న ఈ పోటీలలో వోవెల్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ను ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన జె. రితిక్ రెడ్డి, 7 వ తరగతి, ఎన్. అశ్విన్ రెడ్డి, 5 తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపిక యిన విద్యార్థులకు విశ్వం ఎడ్యు టెక్ సంస్థ నిర్వాహకులు ట్రోఫీలను, ప్రశంసా పత్రాలను అందించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## కరీంనగర్‌లో ఈస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

### - కేంద్ర హెూమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కి బీఎంఎస్ నాయకుల విజ్ఞప్తి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బిఎంఎస్ నేతలు మంత్రి బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్‌లో వేల మంది కార్మికులు, ఈఎస్ఐ కార్డుదారులు ఉన్నారని, ఆసుపత్రి ఏర్పాటుతో కార్మి కులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఇది కార్మికు లకు ఎంతో ప్రయోజనకారంగా ఉంటుందని వివరించారు. తక్షణం కరీంనగర్లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవా లని ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు మంత్రిని కోరారు. ఈ కార్యక్ర మంలో బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నక్క అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ

# పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందిస్తున్నాము

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి అన్నారు. సోమవారం కరీంనగర్ కమిషనరేట్ లో కమిషనరేట్ వార్షిక నేర నివేదిక -2024 సమా వేశం నిర్వహిం చారు. ఈ సంధర్బంగా పోలీసు కమిషనర్ వార్షిక నివేదికను విడుదల చేశారు. 2023 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీసుస్టే షన్లకు కలిపి 14,296 ఫిర్యాదులు అందినవి. 2024 సంవత్సర ంలో కమిష నరేట్ వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లకు కలిపి 18,625 ఫిర్యాదులు అందినవి. పోలీస్ స్టేషన్ ద్వారా అందిన పిటిషన్లలో ఫైనాన్స్ సంబంధి ంచినవి 23% కాగా, బాడీలి అఫెన్సెస్ (శారీరక నేరాలు) 11%, రోడ్ యాక్సిడెంట్స్ 5%, ఇతరాలు 61% గా ఉన్నయ్ని తెలిపారు. 2025 సంవత్సరంలో రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ముఖ్యంగా కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నాము... విసబుల్ పోలీసింగ్ కి మరింత ప్రాముఖ్యత పెంచనున్నాము. అక్రమ కార్య కలా పాలపై ఉక్కుపాదం మోపుతాము. రౌడీ షీటర్లు, వీధి రౌడీలుగా చలామణి అయ్యే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమని స్తామని తెలిపారు. ఆర్థిక నేరాలకు పాల్పడే వారిపై దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్ అవగాహనా,నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని అన్నారు. ట్రాఫిక్ సమ స్యల నివార ణకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలి పారు. ప్రజలతో మంచి సత్సంబంధాలను కలిగివుండి, భాదిత ులకు వెంటనే ప్రతిస్పందించే ఖచ్చితమైన పోలీ సు సేవలు కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాము అని అన్నారు.

## వార్షిక నేర నివేదిక -2024

**సీసీసీ ఫిర్యాదులు:**

2023 సంవత్సరంలో కమిషనరేట్ కార్యాలయానికి సీసీసీ ద్వారా 1301 ఫిర్యాదులు రాగా,2024 సంవత్సరంలో కమిషనరేట్ కార్యాలయానికి సిసిసి ద్వారా 3121 ఫిర్యాదులు అందినవి. ఇందులో భూమికి సంబందించిన 57% కాగా, కుటుంబ సంబంధిత 7%, మోసానికి సంబంధించినవి 16%,ఇతరాలు 20% గా ఉన్నవి.

**ఎఫ్.ఐ.ఆర్. ల నమోదు:**

2023 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా 6041 కేసులు నమోదు కాగా, 2024 సంవత్సరంలో 7027 కేసులు నమోదు అయినవి. అయితే మొత్తంగా కమీషనరేట్ వ్యాప్తంగా 7027 (ఎఫ్.ఐ.ఆర్.) కేసులు నమోదు కాగా 5180 విచారణ పూర్తి అయినవి.

**నేరాల విశ్లేషణ:**

ఈ సంవత్సరం ఆర్థిక నేరాలకు సంబంధించి మొత్తం 726 కేసులు నమోదు కాబడి అత్యధికంగా నమోదు అయిఉంది. ఇందులో సైబర్ నేరాలు 46%, భూమికి సంబంధించిన నేరాలు 15%, నగదుకు సంబంధించి 8%, చిట్ఫండ్ సంబంధించి 7%, జాబ్ ఫ్రాడ్ సంబంధించి 5% ఉన్నవి.

**రాయిటింగ్ (అల్లర్లు/ దొమ్మి) కేసులు 44% తగ్గినవి:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో రాయిటింగ్ (అల్లర్లు) 25 కేసులు నమోదుకాగా, 2024 లో 14 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పొలిస్తే రాయిటింగ్ (అల్లర్లు) కేసులు 44% తగినవి.

**రాబరీ, డెకాయిటి (దోపిడి) కేసులు 38% తగ్గినవి:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో రాబరీ మరియు డెకాయిటి కలిపి 08 కేసులు నమోదుకాగా, 2024 లో 05 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పొలిస్తే రాబరీ మరియు డెకాయిటి కేసులు 38% తగ్గినవి.

**హత్యలు 33% తగ్గినవి**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో 19 హత్య కేసులు నమోదుకాగా, 2024 లో 14 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పొలిస్తే హత్యకేసులు 33% తగ్గినవి.

**చైన్ స్నాచింగ్ కేసులు 30% తగ్గినవి:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో చైన్ స్నాచింగ్ కేసులు 10 నమోదుకాగా, 2024 లో 07 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం తో పోలిస్తే చైన్ స్నాచింగ్ కేసులు 30% తగ్గినవి.

**ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు 9.36% తగ్గినవి:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో 203 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల కేసులు నమోదుకాగా, 2024 లో 184 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పొలిస్తే ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు 9.36% తగ్గినవి.

**ఫైనాన్సియల్ సైబర్ క్రైమ్స్ (ఆర్థిక సైబర్ నేరాలు):**
**సైబర్ నేరాల ఫిర్యాదులు (NCRP):**

2023 సంవత్సరంలో 1654 ఫిర్యాదులు రాగా, 2024 వ సంవత్సరం లో 2282 ఫిర్యాదులు అందినవి. కమీషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాలు 258 కేసులు నమోదుకాగా, 2024 లో 270 కేసులు నమోదయ్యాయి. అయితే 2023 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 114 కేసుల్లో బాధితులు కోల్పోయిన 1.74 కోట్ల రూపాయలు పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచగలగగా, 2024 సంవత్సరంలో ఆర్థిక సైబర్ నేరాల్లో 233 కేసుల్లో బాధితులు కోల్పోయిన 9.87 కోట్ల రూపాయలు పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచగలిగాము. 2024 సంవత్సరానికి గాను 2.57 కోట్ల రూపాయలు బాధితులకు అప్పగించుటకు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందగా 2023 సంవత్సరానికి గాను 66 లక్షల రూపాయలకు పొందినాము.

**ఆర్థిక నేరాలు - భూమి సంబంధిత కేసులు:**

కమీషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో భూతగాదాలకు సంబందించి మరియు నకిలీ పత్రాలు సృష్టించి భూమి కాజేసిన ఘటనల్లో 113 కేసులు నమోదై, 179 మంది అరెస్ట్ చేయబడ్డారు. అందులో 60 కేసులు నకిలి సరిహద్దులు సృష్టించినందుకు నమోదు కాబడినవి.

**చిట్ ఫండ్ కేసులు:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో చిట్ ఫండ్ మోసాలకు సంబంధించి 50 కేసులు నమోదై 09 మంది చిట్ ఫండ్ డైరక్టర్స్ తో సహా 16 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

**జాబ్ ఫ్రాడ్ కేసులు:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో జాబ్ ఫ్రాడ్ మోసాలకు సంబంధించి 33 కేసులు నమోదై 27 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

**పోలీస్ ఎన్ఫోర్స్మెంట్:**

**ఇసుక అక్రమ రవాణా, కేసులు మరియు వాహనాల స్వాధీనం:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 27 కేసులు నమోదై 120 మంది ఆరెస్ట్ కాబడి 244 వాహనాలను స్వాధీనం చేసుకోగా, 2024 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 610 కేసులు నమోదై 1198 మంది అరెస్ట్ కాబడి 797 వాహనాలు స్వాధీనం చేసుకోబడినవి.

**ఎన్.డి.పి.ఎస్. కేసులు:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో ఎన్.డి.పి.ఎస్. (మాదకద్రవ్యాల /గంజాయి) కేసులు 22 నమోదై, 55 మంది అరెస్ట్ కాబడి, 27 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోగా,2024 సంవత్సరంలో ఎన్.డి. వి. ఎస్. (మాదకద్రవ్యాల / గంజాయి) కేసులు 39 నమోదై, 85 మంది ఆరెస్ట్ కాబడి 128 కిలోల గంజాయి స్వాధీనం చేయడం జరిగింది.

**జూదం సంబంధిత కేసులు:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో 43 జూదం కేసులు నమోదై, 281 మంది నిందితులు అరెస్ట్ కాగా, 2024 సంవత్సరంలో 91 జూదం కేసులు నమోదై, 593 మంది నిందితులు అరెస్ట్ కాబడినారు.

**ఎక్సైజ్ కేసులు:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో 183 ఎక్సైజ్ కేసులు నమోదు కాబడి 2641 లీటర్ల మద్యాన్ని స్వాధీనంచేసుకోగా,2024 సంవత్సరంలో 360 ఎక్సైజ్ కేసులు నమోదు కాబడి 4257 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నాము.

## కరీంనగర్ పోలీసులు తీసుకున్న క్రియాశీలకమైన చర్యలు

**యాంటి డ్రగ్ అవగాహనా కార్యక్రమాలు మరియు కమిటీల ఏర్పాటు:**

ఇప్పటివరకు ఈ సంవత్సరం వివిధ పాఠశాలలు, కళాశాలల్లో 56 యాంటి డ్రగ్ సమావేశాలు నిర్వహించడంతో పాటు, 158 యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసాము.

**మరింత పటిష్టంగా రాత్రి పెట్రోలింగ్:**

శాంతి భద్రతలకు సంబందించి డయల్ 100 , పెట్ర ోకార్ విభాగాలకు సమాచారం అందిన వెంటనే నిమి షాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక వివరాలు తెలుసుకుని సహాయక చర్యలు చేపట్టడం జరుగుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియో గంతో ప్రజలకు వేగవంతంగా సేవలందిస్తున్నాము. కమిషనరేట్ నందు రాత్రి పెట్రోలింగ్ మరింత పటిష్టం చేసాము. ప్రతిరోజు రాత్రి పెట్రోలింగ్ లో నైట్ డ్యూటీ అధికారిగా ఒక ఏసిపి స్థాయి లేదా ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి, నైట్ రౌండ్ అధికారులుగా ఎస్సై స్థాయి అది కారి, నైట్ పెట్రోలింగ్ అధికారిగా ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్ లేదా కానిస్టేబుల్, వీరితో పాటు అదనంగా నైట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులుగా ఇద్దరు ఆర్ ఐ లేదా ఆర్ ఎస్సై లు విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాము.

**రౌడీ షీటర్ల పై నిఘా:**

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకుంటున్నాము. ఈ సంవత్సరం పలు నేరాల్లో నిందితులైన 23 మందిపై రౌడీ షీట్లు తెరిచాము.

**కమిషనరేట్ వ్యాప్తంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న 23 మంది ప్రాణాలను కాపాడగలిగాము.**

కమిషనరేట్ వ్యాప్తంగా రెండు ఘటనల్లో బాధితులు పోగొట్టుకున్న 20 తులాల బంగారు ఆభరణాలు గుర్తించి వారికి అందిచాము. కమిషనరేట్ వ్యాప్తంగా నమోదైన పలు కేసుల్లో, ఈ సంవత్సరం 05 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షపడేలా కృషి చేసాము.

**ట్రాఫిక్ విభాగం సేవల విస్తరణ:**

కరీంనగర్తో పాటు కమిషనరేట్ పరిధిలోని హుజరాబాద్ మరియు గంగాధరలో ట్రాఫిక్ సమస్యలు నియంత్రించుటకు ట్రాపిక్ పోలీసులను కేటాయించి సేవలందిస్తున్నాము.

**భరోసా కేంద్రం ప్రారంభం:**

కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమిషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా, 1000 చదరపు గజాల స్థలంలో, 6800 చదరపు అడుగుల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ చే గత 22వ తేదీ డిసెంబర్ నాడు ప్రారంభించబడింది.

# ఒక్క అవకాశమివ్వండి.. ప్రశ్నించే గొంతుకనవుతా

### - అల్ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి - పట్టభద్రుల మద్దతు కోరిన నరేందర్ రెడ్డి



**సూర్య వేములవాడ**

వేములవాడలో అల్ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి సోమవారం విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రుల మద్దతు కోరారు. ఒక్క అవకాశం ఇస్తే చట్ట సభల్లో పట్టభద్రుల గొంతుకగ మీ వాడిగా పోరాడు తానని తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యరంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, పేద విద్యార్థుల విద్యా భివృద్ధి కోసం తాను కట్టుబడి ఉంటానని అన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమ స్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని తెలిపారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు



వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గవ్వల శశిధర్ రెడ్డి, సిద్ధార్థ రాజ్, శ్రీధర్,ప్రవీణ్ రెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.

## లయన్స్ గేట్ ట్యాగ్..

# పోలీసు విధులలో కూడా ఆయన లయన్...

**-రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో తగ్గిన నేరాల సంఖ్య**

**-బ్యాంక్ అకౌంట్ లో పెద్ద మొత్తంలో డబ్బులు ఉంచుకోవద్దు**

**-మావోయిస్టు కదలికలపై ఉక్కు పాదం**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**



**సూర్య-గోదావరిఖని:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నిత్యం ఏదో ఒక సంఘటన చోటు చేసుకోవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనాలు సృష్టించిన అనేక కేసులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఈ ప్రాంతంలో ఒక్కసారిగా కేసుల సంఖ్య తగ్గుమ ఖం పట్టడం నమ్మలేని నిజం. కానీ ఇది నిజం. రామగుండం పోలీస్ కమిషనర్ గా ఎం.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన కొద్ది నెలల్లోనే లయన్స్ గేట్ ట్యాగ్ తో తనదైన శైలిలో పోలీసు విధులను పకడ్బందీగా తన పరిధిలోని అధికారులు, సిబ్బందితో నిర్వర్తించడం ద్వారా క్రైమ్ రేట్ దాదాపుగా తగ్గుముఖం పట్టిందనే చెప్పుకోవచ్చు. అంతేకాకుండా ఇటీవల పోలీస్ స్టేషన్లకు వచ్చేటువంటి ప్రతి ఫిర్యాదును అక్కడ ఉన్న సిబ్బంది స్వీకరించి కేసు నమోదు చేయడం ద్వారా కేసుల సంఖ్య పెరిగినప్పటికీ గత ఏడా దితో పోలిస్తే తగ్గుముఖం పట్టడం పట్ల ప్రజలు పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ నేరస్తులకు సింహస్వప్నంలా మారారని చెప్పుకోవచ్చు. ఈ మేరకు సోమవారం రామగుండం పోలీస్ కమి షనరేట్ కార్యాలయ ఆవరణలో కమిష నర్ ఎం.శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో 2004 సంవత్సరంలో జరిగిన కేసులు, చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. 2003 సంవత్సరంలో 9,424 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 8,167 కేసులు నమోదు అయ్యాయని, 1,257 కేసులు తక్కువగా నమోదు కావడం జరిగిందని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో శాంతిభద్రతల మధ్య సజావుగా జరిగేలా చూశామని చెప్పారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, విలువైన లోహాలు.. మొత్తం స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.2.81 కోట్లు అని తెలిపారు. మహారాష్ట్ర లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లను రామగుండం కమిషనేంట్ పోలీసులు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించినట్లు చెప్పుకొచ్చారు. కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ 12,779 కేసులు నమోదు కాగా ఇందులో 5,469 మందికి న్యాయస్థానాలు రూ.76,99,329 జరిమానా విధించినట్లు చెప్పారు. అక్రమంగా తయారు చేసిన మద్యం విక్రయాలు, జూదం, అక్రమ ఇసుక రవాణా, ఎక్సైజ్ ఐఎంఎఫ్ఎల్ కేసులు, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టం క్రింద కేసులు, నిత్యావసర వస్తువుల చట్టం, ప్రజా పంపిణీ వ్యవస్థ కి సంబంధించిన కేసులతో పాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన అన్ని కేసులు నమోదు చేసి చట్ట వ్యతిరేక కార్యక్ర మాల పట్ల కఠినంగా వ్యవహరిం చడం జరుగు తుందని సీపీ వివరించారు. ఆపరేషన్ గరుడ పేరుతో నేరా లు జరిగిన ఘటన స్థలానికి ముందుగానే డ్రోన్ కెమెరా వెళ్లి అక్కడ జరిగిన దృశ్యాలను చిత్రీకరించడం ద్వారా అసాంఘిక శక్తుల నిర్మూలన, నేరాల నియంత్రణ జరుగుతూ వస్తుం దని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనకు వచ్చిన సందర్భ ంలో ఆపరేషన్ గరుడ కు సంబంధించిన వివ రాలు తెలుసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ గరుడ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు సూచన చేసినట్లు తెలిపా-రు. మావోయిస్టు కార్యకలాపాల కు చెక్ పెట్టేం దుకు ఆపరేషన్ డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలను పూర్తిగా లేకుండా చేశామని, మావోం ఇస్టుల ఉనికి కమిషనరేట్ లో ఉండకూడదనే ఛాలెంజ్ తో సమర్థవంతమైన పోలీసు విధులను తమ అధికారులు, సిబ్బంది నిర్వర్తించడం జరుగుతుందని చెప్పారు. బాల కార్మికుల పిల్లల కోసం ఇటుక బట్టీల వద్ద వర్క్ సైట్ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, కార్మికుల పిల్లలు విద్యకు దూరం కావద్దనే ఉద్దేశంతో ఇట్టి కార్యక్ర మానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అదేవిధంగా న్యాయస్థానాల ద్వారా 80 కేసుల్లో 135 మందికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, నేరం చేయాలనుకునే వారికి వెన్నులో వణుకు పుట్టేలా పటిష్టమైన పోలీసు సేవలు అందించడం జరుగుతు ందని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మీడియా సమావే శంలో వివరించారు. ఈ మీడియా సమావేశంలో పెద్దపెల్లి డీసీపీ చేతన, మం చి ర్యాల డీసీపీ ఏ.భాస ్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామ గుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు :32 - జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్ట ర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, గౌతమ్ రెడ్డి లతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవ హరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజా వాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా




తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**-ప్రజావాణిలో దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశిం చారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు అందజేసి, సమస్యను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. సోమవారం నాటి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 56, సిరిసిల్ల



మున్సిపల్ కార్యాలయానికి 26, ఎస్పీకి 7, ఎస్ డీ సీ, జిల్లా సంక్షేమ అధికారి కి ఐదు చొప్పున, విద్యా శాఖకు 4, ఉపాధి కల్పన శాఖకు 3, జిల్లా పంచాయతీ అధికారి, హండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, సర్వే, వ్యవసాయ శాఖ, ఎంపీడీఓ ఎల్లారెడ్డి పేటకు రెండు చొప్పున, ఎంపీడీవో కొనరావుపేట, వీర్ణపల్లి, వేములవాడ రూరల్, ముస్తాబాద్, గంభిరావుపేట చందుర్తి, డీఎం డబ్ల్యూఓ, ఎల్ డీఎం, ఈఓ వేములవాడ టెంపుల్, లేబర్ ఆఫీసర్, ఇరిగేషన్, ఎంబీ ఇంట్ర, ఏరియా ఆసుపత్రి, ఎస్సీ కార్పొరేషన్,సెస్, అటవీ శాఖకు ఒకటి చొప్పున ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికా రులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి..

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ పటేల్ (స్థానిక సంస్థలు) , లక్ష్మీ కిరణ్ ( రెవెన్యూ) మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించ-ాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 240 వినతులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కు సంబంధించి 38 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి,ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలి..**
జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు.

## డిసెంబర్ 31 వేడుకలపై స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

**- ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే పీడీ యాక్టులే**

**- డిఎస్పి అడ్లూరి రాములు**

**సూర్య మెట్‌పల్లి**




డిసెంబర్ 31 వేడుకలు పోలీసు సూచనలు పాటిస్తూ శాంతి యుత వాతావరణంలో జరు పుకోవాలని. డిసెంబర్ 31నాడు రాత్రి జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్లపై కేకులు కట్ చేస్తూ హల్ చల్ చేయవద్దని డిఎస్పీ రాములు అన్నారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ కేంద్రంతో పాటు మెట్ పల్లి,కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథ లాపూర్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో మండల కేంద్రాలతో పాటు, గ్రామాలలో ప్రత్యే కంగా టీమ్ లు ఏర్పాటు చేసి డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్స్ కి బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకి బైకులు ఇవ్వరాదని పట్టుబడితే మైనర్ల తల్లి దండ్రులు, బైక్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలు ష్యం చేయడం, అధిక వేగంతో వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఇత రులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చెయడం జరుగుతుందని పేర్కొన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయ రాదన్నారు. రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదు.డీజే లు నిషేధించడం జరిగింది. డీజేలు సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి అల్లర్లు సృష్టించిన వారిపై ఫీ డీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు.ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపా లపై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్ట డం,మహిళలను ఇబ్బంది పెట్టినా, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.బహిరంగ ప్రదేశం లో మద్యపానం నిషేధించబడిందని బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు.పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజ లు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందిం చవలసిందిగా కోరారు, ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుల తో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ ప్రజలకు డిఎస్పీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఆదివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ చైర్మన్, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసి వి.లచ్చి రెడ్డి మాట్లాడుతూ ప్రజల,రైతుల భూ సమస్యలు తీర్చడానికి ధరణి స్థానంలో ప్రభుత్వం "భూ భారతి చట్టం-2024" తీసుకురావడం జరిగిందన్నారు.గతంలో నిర్వీర్యం అయిన గ్రామ రెవిన్యూ వ్యవస్థను పునః ప్రతిష్టాపన చేయడానికి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమం కొరకు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. పూర్వ గ్రామ రెవిన్యూ అధికారులను, గ్రామ రెవిన్యూ సహాయకులను తిరిగి రెవిన్యూ శాఖలోకి తీసుకురావడానికి తమ సంఘం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ధరణి ఆపరేటర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల టిజిఆర్ఎస్ఏ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింద న్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని అభినందించారు. ఉద్యోగు ల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటిఏ రాష్ట్ర అధ్యక్షుడు రాము లు, ప్రధాన కార్యదర్శి పాక రమేష్,సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ గారు,మహిళా అధ్యక్షురా లు రాధ, టిజిఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భిక్షం, తహశీల్దార్లు బండి రాజేశ్వరి,చిల్ల శ్రీనివాస్,ఇతర తహశీల్దార్లు,ఉమ్మడి జిల్లా రెవెన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సగరులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**సూర్య, హుజురాబాద్**

సగరులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, సగరులు ఐకమత్యంతో పని చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకెళ్లాలని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో సగర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరుల సమస్యలపై, ప్రభుత్వాలపై పోరాటం చేసేందుకు ఐకమత్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు అనగానే ఎవరూ వ్యక్తిగతంగా తీసుకోకుండా సోదర భావంతో తీసుకుని ఎన్నికల అనంతరం అందరూ ఐకమత్యంగా పనిచేస్తూ సగరుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముందుకెళ్లాలని సూచించారు.

**- సగర సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్**

సగర సంఘం అధ్యక్షుడిగా దేవునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కట్ట రాజు, కోశాధికారిగా కాటిపెల్లి కుమారస్వామిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరి కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు నలుబాల భిక్షపతి, కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, యువజన విభాగం అధ్యక్షుడు మర్క సురేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడిపెల్లి కొటేశ్వర్, కుర్మిండ్ల రాజు, నలుబాల మధు, నాయకులు ఏరుకొండ ప్రసాద్, నలుబాల మురళి, దేవునూరి శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, నలుబాల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్.పి.హెచ్.ఎస్ లో మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష పోటీలు

**సూర్య, ఇల్లందకుంట**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, మోడల్ స్కూల్స్ విద్యార్థులకు ఇల్లందకుంట మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష పోటీలను కే. మల్లారెడ్డి స్కూల్ అసిస్టెంట్ సోషల్ వంతడుపుల, ఏ. మనోహర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఇల్లందకుంట ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి ప్రతిభ పరీక్షలకు మండలంలోని ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు. ఇట్టి ప్రతిభా పరీక్షల్లో జిల్లా పరిషత్ పాఠశాల నుండి ప్రథమ స్థానాన్ని ఎం నాగరాజు (జెడ్.పి.హెచ్.ఎస్ ఇల్లందకుంట), ద్వితీయ స్థానాన్ని ఓ. గణేష్ (జెడ్.పి.హెచ్.ఎస్ ఇల్లందకుంట), తృతీయ స్థానాన్ని సిహెచ్. అఖిలేశ్వర్ (జెడ్.పి.హెచ్.ఎస్ ఇల్లందకుంట) విద్యార్థులు కైవసం చేసుకున్నారు. కేజీబీవీ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ప్రథమ స్థానాన్ని ఉప్పుల శ్రీ చక్ర (కేజీబీవీ ఇల్లందకుంట), ఎం. అనుదీప్ ద్వితీయ స్థానం (టీఎస్ మోడల్ స్కూల్ టేకుర్తి) కైవసం చేసుకుని జిల్లా ప్రతిభా పరీక్షలకు ఎంపిక కాబడినారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులను అభినందించి రానున్నటువంటి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులను సాధించి పాఠశాలకు, వారి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండి పిఎస్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ

**సూర్య, చొప్పదండి**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్‌ను సోమవారం సాయంత్రం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు.పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్సు, విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఫ్రెండ్స్ చేయూత

**సూర్య, మెట్‌పల్లి**



పట్టణంలోని చైతన్య నగర్‌కు చెందిన మహేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మహేష్ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్ది శ్రీనివాస్ గౌడ్, చిన్నయ్య, మణిదీప్, అరవింద్, ప్రశాంత్, సన్నీ, బాలకిషన్‌లు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

**- టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్**

**సూర్య, హుజురాబాద్**



ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అందరికి నూతన సంవత్సరం మంచి జరగాలని హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ సంవత్సరం ముగింపు సందర్భంగా డిసెంబర్ 31 రోజున రోడ్ల మీద నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు. ఎవరు ఉండే ప్రదేశాలలో వారు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని అన్నారు. మంగళవారం రాత్రి, బుధవారం వేడుకలు చేసుకునే వారు ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించినట్లు, ప్రవర్తించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండల పరిధిలో నాలుగు బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు జరపడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఎవరు కూడా నూతన సంవత్సర వేడుకలను వారి వారి కి సంబంధించిన ప్రదేశాలలో మాత్రమే జరుపుకోవాలని, ఎవరైనా నిబంధనలకు అతిక్రమించి ప్రవర్తిస్తే వారిపైన చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరికి ఇబ్బందులు కలగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు.

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డి గాని రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, అభిమానులు రెడ్డిగాని రాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, సముద్రాల లక్ష్మణ్,కుంట రాజేందర్ రెడ్డి,పోలు రాము రమేష్, పొన్నాల చిరంజీవి, బోయిని కృష్ణ బాబు, సమద్,చంద్రమౌళి,అనిల్, దుర్గ ప్రసాద్, ఎలుక శ్రీధర్, నీలం జగపతి రెడ్డి, బొంతపల్లి అనిల్, కాల్వ కుమార్ రేగటి దేవేందర్, రెడ్డి గారి స్వామి ,అశోక్, కోటి, సదానందం నాగరాజు, రెడ్డి గాని మోగిలి,అరుణ్ సాయి, నేదునూరి తిరుపతి, అశోక్, దినేష్,కవంపల్లి రాజ్ కుమార్, ఉదయ్ కుమార్, కిరణ్ కుమార్,వేణు, మారుతి, జగదీష్, భోయిని ప్రశాంత్, ఎలగందుల సంపత్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**- టీ యు డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య, కొత్తపల్లి**



దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని టీయూ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో ప్రజలకు న్యాయం జరిగే వార్తలను నిరంతరం జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ప్రచురిస్తున్నారని కానీ కొందరు దుర్దేశపూర్వకంగా జర్నలిస్టులపై దాడులు చేస్తున్నారని ఈ పద్ధతిని మానుకోవాలని హితవు పలికారు. జర్నలిస్టులపై దాడి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా బలమైన చట్టాలు రూపొందించాలని కోరారు.

## మనిషా పటేల్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య, మెట్‌పల్లి రూరల్**



ఇటీవల కిషన్ సేవ రత్న జాతీయ అవార్డు అందుకున్నా మెట్‌పల్లి మండల పశు వైద్యాధికారిణి మనీషా పటేల్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అభినందించారు. సోమవారం జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.ఎల్. మనోహర్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేష్ లతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలెక్టర్ ను కలవగా మనిషా కిసాన్ సేవ రత్న అవార్డును అందుకోవడం పట్ల ఆయన అభినందించారు.

# నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండా జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ జిల్లా కార్యాలయం మంకమ్మ తోటలో ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాం పెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటి వరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ



నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని, కుల వృత్తుల పరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంది. దాదాపు విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్ వినయ్ సహాయ కార్యదర్శులు శ్రీజ భోగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్ సందేశ్ గట్టు ఆకాష్ రాకేష్ నాయకులు అక్షయ్ రమేష్ నవదీప్ నవీన్ కవిత మానస అంజలి, రైజ్వన తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలి

### - మేనేజ్మెంట్ ట్రైనీ శిక్షణా తరగతులను ప్రారంభించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్స్టర్నల్ మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్, హైడ్రో జియాలజీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు ఇండక్షన్ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దరు హైడ్రో జియాలజీ ట్రైనీలు పాల్గొన్నారు. వీరికి రెండు వారాల పాటు సింగరేణి



సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. క్లిష్టమైన మైనింగ్ పనులలో ఇష్టంతో కష్టపడి పని చేయాలని కంపెనీలో ఉత్పత్తి ఉత్పాదకతను తమ వంతుగా చాలా నిబద్ధతతో, క్రమశిక్షణతో భావితరాలకు సింగరేణి తల్లిని తలమానికం చేసే బాధ్యత మీ అందరి మీద ఎంతో ఎక్కువగా ఉందని అన్నారు. కొత్త తరం ఉద్యోగాలు, అధికారులు అందరూ కలిసి కట్టుగా పనిచేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని పోటీ ప్రపంచంలో ప్రతిభ, సామర్థ్యం, పని సంస్కృతులను పెంచుకుంటూ ముందుకు సాగాలని నిరంతరం నేర్చుకుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని వారు అన్నారు. ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తికి సంస్థ ఎదుర్కొంటున్న బొగ్గు నాణ్యత, భూ సమస్యలు, ఫారెస్ట్ అనుమతులు, సాంఘిక స్థితిగతులను గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్ డిజిఎం ఎస్ డీఎం హుస్సైనీ, సిమ్టార్స్ డిజిఎం జీవీఎన్ విజయ్ కుమార్, ఐఇడి డీజీఎం మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్, మేనేజ్మెంట్ ట్రైనీ శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి సామాజిక సేవలో నిరంతరం ముందు ఉంటూ సమాజంలోని అభాగ్యులకు, సామాన్యులకు చేదోడు వాదోడుగా నిలుస్తూ అందరి ప్రశంసలను అందుకుంటున్నారు. గత సంవత్సర కాలంలో జిల్లాలోని సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు మీడియా దృష్టికి తీసుకు వెళుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.వారి సేవలను పలువురు అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలు యువత సమస్యలే ధ్యేయంగా ముందుకు సాగుతూ యువతకు దిశా నిర్దేశం అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. భవిష్యత్తులో ఇలాగే మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి ప్రజా నాయకుడిగా ప్రజలకు సేవ చేసి చెరగని ముద్ర వేసి రాజకీయాలలో రాణించాలని పలువురు ఆకాంక్షించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**




లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ముఖ్య అతిథి 320G డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు స్థానిక కొండ సత్యలక్ష్మి గార్డెన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రాములు, రీజియన్ చైర్ పర్సన్స్ లయన్ గాలిపెల్లి వెంకట్, లయన్ కొండ రాంబాబు, 320A పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సూరంపల్లి రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ నడిపెల్లి ప్రసాద రావు, గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మమత వేణు, సభ్యులు లయన్ గోనె చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లు సృష్టిం స్తేకఠిన చర్యలు

**- డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి**
**- ఎస్ఐ నరేష్ కుమార్**




**సూర్య మల్యాల**

డిసెంబర్ 31న అల్లర్లు సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ కుమార్ అన్నారు. మండల ప్రజల కు యువతకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ యువత 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్డుపై కేక్ కటింగ్లు చేస్తే, గుంపులు గుంపులుగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగజేసిన, మద్యం సేవించి ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉత్తమ జోన్ చైర్మన్గా చింతల కిషన్ పటేల్

**సూర్య కరీంనగర్ టౌన్**




2023-2024 సంవత్సరానికి గాను జోన్ చైర్మన్గా చింతల కిషన్ పటేల్, చేసిన ఉత్తమ సేవలకుగాను, LCIF, అల్పా హారం, అన్న ప్రసాద వితరణ ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు, నేత్రదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను కరీంనగర్లోని కెఎస్ ఎల్ గార్డెన్స్లో రీజియన్ కాన్ఫరెన్స్ ముఖ్య అతిథిగా విచ్చేసిన మామిడి గిరిధర్, హనుమండ్ల రాజిరెడ్డి, కొండ రాంబా బు, చేతుల మీదుగా ఉత్తమ జోన్ చైర్మన్గా అవార్డు తీసుకోవడం జరిగినది.ఈ అవార్డు తీసుకున్నందుకుగాను కోదండరాములు, మోర భద్రేశం, గుర్రం శ్రీనివాస్ రెడ్డి,కొండ వేణుమూర్తి, చిదుర సురేష్,పురుమల్ల శ్రీనివాస్, ఇంజనీర్ కొల అన్నారెడ్డి,బొమ్మ పవన్ కుమార్, మెతుకు సత్యం, వాలేటి శ్రీనివాసరావు, నడిపెల్లి ప్రసాదరావు,పెద్ది విద్యాసాగర్ కాంరెడ్డి నరసింహా రెడ్డి,బట్టు రాజేందర్, పోగుల ఆంజనేయులు కపిల్ మాధవ, కాంరెడ్డి నారా యణరెడ్డి, తోట రాజేందర్, బట్టు వెంకటేష్, కాంతాల రాజి రెడ్డి, కంటం వెంకటరమణారెడ్డి,ఎలగందుల మునీందర్, మంద వెంకటరమణా రెడ్డి, పుర ప్రముఖులు వివిధ రీజియన్కు సంబంధించిన చైర్మన్లు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో అభినందనలు తెలిపారు.

## అత్యున్నత విద్యనందిస్తున్న కాకతీయ సీబీఎస్ఈ

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న కాకతీయ విద్యాసంస్థల అనుబంధ శ్రీ కాకతీయ సీబీఎస్ఈ హై స్కూల్ విద్యార్థులకు అత్యున్నత విద్యను అందిస్తున్నదని పాఠశాల కరస్పాండెంట్ ఆవిరినేని సుధాకర్ రావు అన్నారు సోమవారం స్థానిక ఎం పి ఆర్ గార్డెన్లో వాయిస్ ఆఫ్ కాకతీయ పేరిట విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి లైఫ్ కోచ్ మోటివేటర్ ఎంవిఎన్ కశ్యప్ హాజరై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులు అద్భుతంగా ఇంగ్లీషులో మాట్లాడుతున్నారని అన్ని సబ్జెక్టులలో తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటున్నారని వారు మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు పాటించవలసిన విషయాలను తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ఈ ప్రాంతంలో 30 ఏళ్లుగా విద్యారంగంలో విశేష సేవలు అందించి వేలాదిమంది ప్రతిభ కలిగిన విద్యార్థులను సమాజానికి అందించినామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులందరికీ అత్యుత్తమ విద్యను అందించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి చావుకు కారణమైన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**- రిమాండ్కు తరలింపు**

**సూర్య మెట్పల్లి**

మండలంలోని రాజేశ్వరరావుపేట్ గ్రామ శివారులో మామిడి తోట వద్ద అడవి పందుల కోసం కరెంట్ షాక్ ఏర్పాటు చేసి వ్యక్తి చావుకు కారణమైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈనెల 21వ తేదీన రాజేశ్వంరావు పేట్ గ్రామానికి చెందిన బైరి లక్ష్మి నర్సయ్య తన తోటలోకి అడవి పందులు రాకుండా నలుగురు వ్యక్తులతో తన తోట వద్ద కరెంట్ షాక్ ఏర్పాటు చేయించగా, అందులో నవీన్ అనే వ్యక్తి కరెంట్ షాక్ కు గురై మరణించగా, కరెంట్ షాక్ పెట్టించిన విషయాన్ని బైరీ నర్సయ్య ఎవరికి చెప్పకుండా గోప్యంగా ఉంచగా సోమవారం కొందరు వ్యక్తులు ఈ విషయంపై సమాచారం ఇవ్వడంతో సీఐ తన బృందంతో రాజేశ్వరరావు పేట్ కు వెళ్లగా మరణించిన వ్యక్తితో ఉన్న జంగిటి పెద్ద నరసయ్య, బైరి లక్ష్మి నర్సయ్య లు ఇద్దరూ మాట్లాడుకొనుచుండగా ఇద్దరినీ విచారించగా కరెంట్ షాక్ పెట్టించానని ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి, కరెంట్ షాక్కు ఉపయోగించిన వైరు, రెండు మోటార్ సైకిల్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## విద్యార్థులకు మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీలు సోమవారం బోర్నపల్లి జెడ్పి సెకండరీ పాఠశాలలో జరిగాయి. ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ చెల్పూర్ పాఠశాల విద్యార్థి బి హర్షవర్ధన్ మొదటి స్థానం, సిహెచ్ వర్షిత రెండవ స్థానం, బి అర్చన మూడవ స్థానం పొందారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాసంస్థ విద్యార్థులు వర్షిత్ రెడ్డి, రవూఫ్ ఉమ్మడిగా మొదటి స్థానం, మహాత్మ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన శృతి రెండవ స్థానం పొందారు. కాగా జనవరి 4న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి ప్రతిభ పాఠవ పోటీలలో వీరు పాల్గొంటారని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, మల్లేశం సుకన్య భాగ్యరేఖ, వెంకటరమణ రెడ్డి ఓరుగంటి తిరుపతి పవన్ కుమార్, వెంకటేష్, స్వర్ణలత వేణు పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ మంజూరు చేయడం సంతోషదాయకం

**- మాజీ ధర్మపురి దేవస్థాన కమిటీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు**

**సూర్య మెట్పల్లి**




మెట్పల్లి ప్రాంతానికి ఎమర్జెన్సీ సర్వీస్ల కోసం అధునాతన పద్ధతులతో నూతన 108 వాహనాన్ని మంజూరు చేయడం సంతోషదాయకమని మాజీ ధర్మపురి దేవస్థాన కమిటీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం నూతన 108 అంబులెన్స్ సర్వీస్ను పరిశీలించారు. పాత అంబులెన్స్ పాడైపోవడంతో ప్రజల కోరిక మేరకు నూతన అంబులెన్స్ ను ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు. పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్, మార్గం గంగాధర్ ముఖీమ్ బత్తుల భరత్, ప్రసాద్,చిరంజీవి, నాయిని సురేష్ మహిపాల్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఐక్యతే ప్రధానం

## మిద్దెపాక రవీందర్

**సూర్య, బోయినపల్లి.**

సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందాలి అంటే జాతి మొత్తం ఐక్యం కావడమే ప్రధాన లక్ష్యం అని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో నేడు వివిధ పార్టీలు సంఘాలకు చెందిన మాదిగ జాతి నాయకులు యువకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక పాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి ఎల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60,70 లక్షల మంది జనాభా కలిగిన అతిపెద్ద కులంగా ఉన్నప్పటికీ ఐక్యం లేని కారణంగా జాతి అభివృద్ధి చెందడం లేదన్నారు. ఐక్యంగా ఏ ఏ కులాలు అయితే కలిసికట్టుగా ఉంటున్నారు పాలకులు ఎవరు అధికారంలో ఉన్న వారికే పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. జనాభా తక్కువ కలిగినటువంటి కులాలు రాజకీయరంగంలో ఆర్థిక రంగంలో బాగా అభివృద్ధి చెందుతూ ఎక్కువ జనాభా కలిగినటువంటి కులాలపై ఆధిపత్యం చేస్తున్నారని వారు విమర్శించారు. మాదిగ జాతిలో పుట్టిన ప్రతి ఒక్కరూ ఎంత పెద్ద స్థాయిలో ఉన్న రాజకీయ నాయకుడు కానివ్వండి వ్యాపారస్తులుగానివ్వండి ఉద్యోగస్తులు కానివ్వండి జాతి ఐక్యత కోసం అభివృద్ధి కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్రంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలందరినీ ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేంతవరకు నిరంతరం కంకణ బద్ధులై మాదిగల ఐక్య సంక్షేమ సంఘం పాటుపడుతుందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ జాతి ఐక్యతకు అభివృద్ధికి కలిసి రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల అనిల్, అజయ్, శేఖర్, సాగర్, ప్రసాద్, జగన్, రాజు, అనిల్, మహేందర్, ఈశ్వర్, శ్రీనివాస్, లక్ష్మీరాజం, చరణ్ పాల్గొన్నారు.

## జాతీయ బిసి యువజన సంఘం మండల కమిటీ నియామకం

**సూర్య, తంగళ్ళపల్లి**



జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ తంగళ్ళపల్లి మండల కమిటీని నియమిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. తంగళ్ళపల్లి మండల గౌరవ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎగుర్ల ప్రశాంత్,మండల అధ్యక్షునిగా రాళ్ల పేట గ్రామానికి చెందిన ఘనది కిషన్,ఉపాధ్యక్షునిగా మండపల్లి గ్రామానికి చెందిన అమరగుండ ప్రశాంత్,ప్రధాన కార్యదర్శిగా రామన్నపల్లి గ్రామానికి చెందిన మేడుదుల గంగరాజు, కార్యదర్శిగా గోపాల్ రావు పెల్లి గ్రామానికి చెందిన రంగు మని కుమార్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**సూర్య, తంగళ్ళపల్లి**



పెద్దమనిషిగా చలామణి అవుతూ పోలీసుల పేరిట అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వ్యక్తి,ఈనెల 26వ తేదీన న తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు ప్రేమ జంట పెళ్లి చేసుకుని రాగా,అట్టి వ్యవహారంలో పెద్దమనిషిగా వ్యవహరిస్తూ పెళ్లికొడుకు వద్ద 15000 రూపాయలను ఇవ్వమని బలవంతం చేసిన ఇందిరమ్మ కాలనీకి చెందిన వ్యక్తి పై,పెళ్లి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తులో భాగంగా బెదిరించిన వ్యక్తిని అరెస్టు చేశామని తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల పరిధిలో పంచాయతీలు,సెటిల్మెంట్లు, పోలీసుల పేరుతో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## వాణినికేతన్ ఉపాధ్యాయుడికి నంది అవార్డు.

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ముస్కానీపేట గ్రామానికి చెందిన తునికి తిరుపతికి నంది అవార్డు లభించింది.ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అధైర్య పడకుండా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో జరుగుతున్నటువంటి సాహితీ సమావేశాల్లో పాల్గొని చక్కని కవితలు కథలు ఏకపాత్రాభినయాలతో కవుల మనసులను గెలుస్తూ ముందుకేళుతున్నారు.ఆయన వ్రాసినటువంటి కవితలు కథలను, మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారికి పంపించగా, కవితలను కథలను సంస్థ వారు క్షుణంగా పరిశీలించి నంది అవార్డుకు ఎంపిక చేశారు.ఆదివారం రాష్ట్ర రాజధాని లోని హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన సాహిత్య వేదికపై మెగా హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు శిరీష రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, సినీ నటులు పృథ్వీరాజ్ ల చేతుల మీదుగా తిరుపతికి నంది అవార్డు అందించారు. నంది అవార్డురావడం పట్ల ఆనందంగా ఉందని, సాహిత్యం పై మరింత పట్టు సాధించి మరెన్నో విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.సహకరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ తూము కుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, శ్రీనిధి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న తిరుపతి ప్రభుత్వ%శీ% సహకరించాలని కోరారు.



## మండల అభివృద్ధి కొరకు 4కోట్ల 70లక్షల నిధులు మంజూరు

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**

మండల అభివృద్ధి కొరకు రూ. 4కోట్ల 70 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో గంభీరావుపేట మండల పరిసర గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఆరోగ్యారంటీల అమలుతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసిలు నిరుపేదలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తుందని అన్నారు. మండలంలో ఆయా గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం వివిధ అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరయ్యాయనితెలిపారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఎడబోయిన ప్రభాకర్ గిరిగంటి రాజనర్సు భూక్య విటల్ ఫ్యాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి సోషల్ మీడియా ఇన్చార్జి గౌరీ శంకర్ నాయకులు రాజనర్సింహారెడ్డి ఇరిగి పరుశరాములు అక్క పెల్లి బాలయ్య భూమరాజ్యం పిట్ల వెంకటి లక్ష్మీనారాయణ గౌడ్ జంగం రాజు భాస్కర్ నాయక్ వేషాల వెంకటి గుడి కాడికి కుమార్ యాదుల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో న్యూ ఇయర్ వేడుకలు రద్దు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో న్యూ ఇయర్ వేడుకలు రద్దు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపక సూచకంగా సింగరేణి సంస్థ లో సాంప్రదాయకంగా జరిగే న్యూ ఇయర్ వేడుకలను, కేక్ కటింగ్ లను రద్దు చేశారు.




## తంగళ్ళపల్లి పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి

**సూర్య, తంగళ్ళపల్లి**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినారు.ఈ తనిఖీలో హాజరు పట్టికను,మందుల నిల్వలను,కేంద్ర ఆరోగ్య పథకాల రికార్డులను పరిశీలించి, abha( nu²) ఆన్లైన్లో నమోదు,ఎన్ సి డి( దయాబెటిస్,రక్తపోటు, క్యాన్సర్),మాతా శిశు సంరక్ష కార్యక్రమాన్ని లక్ష్యాలు సాధించాలని తంగళ్ళపల్లి వైద్యాధికారిని డాక్టర్ స్నేహ కు సూచించారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారంకు ఎస్ఎఫ్ఐ కృషి

**- జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**సూర్య, వేములవాడ**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు సామల్ల సాయి భరత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ 55 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం దేశంలో నెంబర్ 1 గా ఉందని, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అధ్యయనం పోరాటం నినాదంతో ముందుకు సాగుతుందని, ఎందరో అమరవీరుల త్యాగమే నేడు విద్యార్థి సంఘం ప్రతిష్టతో గొప్ప స్థాయిలో ఉందని తెలిపారు. కేరళలో ప్రారంభం అయినా సంఘం నేడు దేశ వ్యాప్తంగా జెండా రెపరెపలాడుతుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్న వాటిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఇష్టం వచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు ఇస్తూ కేవలం అవి మాటలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకపడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ కార్యదర్శి కడారి శివ, నాయకులు ప్రభాస్, వినయ్, సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

**సూర్య, సెంటినరీ కాలనీ**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని ఐఎన్టీయూసీ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీ లోని ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఆవరణలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను అధ్యక్షతన భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందగా సంతాపం కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక్క నిమిషం పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, రామగిరి మండల అధ్యక్షుడు రొద్ద బాపన్న, సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచులు, అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు క్షేత్ర స్థాయిలో నీరు ఇవ్వకుంటే రైతు ఉద్యమం ప్రారంభిస్తా

**- శీలం స్వామి**

**సూర్య, ముస్తాబాద్**



మనేరు వాగు నుండి వచ్చే సాగు నీటిని రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించకుంటే రైతు ఉద్యమము ముస్తాబాద్ నుండి ప్రారంభిస్తానని బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు శీలం స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో మనేర్ ను నింపి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించి పంటలను పండించిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది.అదే తరహాలో నీటిని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని,లేకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన ముస్తాబాద్ నుండే రైతు ఉద్యమం ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో రైతులు అక్కపెల్లి నారాయణ,సుంచు దేవయ్య,చెవుల బాలేల్లు,జంగం పెద్దులు,లోకం శ్రీను,బాలయ్య, రాజయ్య,బాబు, నరసింహులు,ఎడ్ల రాజు,పెద్దూరి యాదగిరి,లక్కిరెడ్డి యాదగిరి,బిట్ల రవి,లింగం,నారాయణ,బాల్ రాజు,పాల్గొన్నారు.

## లారీ ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు.

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



సైకిల్ పై వెళ్తున్న దంపతులను లారీ ఢీకొనడంతో వారికి తీవ్ర గాయాలు య్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం రాజీవ్ నగర్ కు చెందిన గుడ్ల కౌసల్య(51), రాజు(55) అనే దంపతులను సోమవారం మధ్యాహ్నం వేగంగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యను చెప్పుకునేందుకు దంపతులు సైకిల్ పై వెళ్తుండగా పట్టణంలోని నర్సింగ్ కాలేజీ దగ్గర బైపాస్ రోడ్డులో ఈ దుర్ఘటన జరిగింది. వేగంగా వస్తున్న లారీ సైకిల్ పై వెళ్తున్న దంపతులను ఢీకొట్టడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న దంపతులను పోలీసులు హుటాహుటిన సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు లారీ డ్రైవర్ నా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# ఫీజురియంబర్స్మెంట్ నిధుల సాధనకై జనవరి 8న ఛలో హైదరాబాద్

**- బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ చారి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పట్టణంలో జనవరి 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్లని బిసి సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి సుమారుగా 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కు ఏ విధంగా అయితే స్కాలర్షిప్లు విడుదల చేస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి అని



అన్నారు,బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ బీసీ గురుకులకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించాలి మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలి,ప్రైవేటు యూనివర్సిటీలలో రిజర్వేషన్లను అమలు చేయాలి,పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలి. హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. అదే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి బీసీ సంక్షేమ,విద్యార్థి ,యువజన నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బీసీ విద్యార్థుల సమర శంఖారావాన్ని విజయవంతం చేయాల్సిందిగా బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి కోరారు, ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రచమల్ల రాజు,బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గాలి శ్రీధర్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, మంద వెంకన్న, గొడిషల రమేష్ ,బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్,బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే ప్రజ్యోత్,బిసి విద్యార్థి సంఘం నగర అధ్యక్షులు అజయ్,బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, బియ్యని తిరుపతి,తల్లపల్లి మహేష్,బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శులు ఆదర్శ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం, స్వాదార్ హెూమ్ ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగు ణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యం లో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హెూమ్ ను సందర్శించారు.వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు మరియు వికలాంగులతో కలిసి ముచ్చటించారు వృద్ధులకు సరైన వైద్య సదుపా యాలు కల్పించాలని సూచించారు. స్వాదార్ హెూమ్ లో ఉన్న వారితో మాట్లాడుతూ యవ్వన ంలో ఆకర్షణ కు లోనై దానిని ప్రేమ గా భావించి కష్టపడి చదువిస్తున్న తల్లి తండ్రుల ను ఇబ్బందులకు గురిచేసి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని అలా తెలియజేయకుండా ఉంటే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఆహార పదార్థాలను నిలువ గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవ లసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా వృద్ధుల, వికలా ంగుల ఆశ్రమంలో, స్వాధార్ హెూమ్ లో పండ్ల పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో వృద్ధాశ్రమము, స్వాధార్ హెూం సిబ్బంది పాల్గొన్నారు.

## పైడిమడుగు నుండి ఇసుక రవాణా అనుమతి ప్రారంభం

**సూర్య -కోరుట్ల**

ప్రభుత్వ అనుమతితో సోమవారము నుండి మండలంలోని పైడిమడుగు గ్రామము నుండి అనుమతి పొందిన ఇసుక రవాణా ప్రారంభించినట్లు తాసిల్దార్ ఇట్యాల కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంనుండి అనుమతి పొందిన ఇసుక రవాణాను ప్రారంభించినట్లు తాసిల్దార్ తెలిపారు. ఇసుక రవాణా చేయాలనుకునే ట్రాక్టర్ యజమానులు సరియైన వాహనాల పత్రాలు, డ్రైవర్ లైసెన్స్ వివరాలు తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించి ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు ఎనిమిది వందల రూపాయలు డిడి చెల్లించినట్లయితే ప్రతిరోజు ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రవాణా సౌకర్యం సెలవు దినాలలో ఉండదని కేవలం కార్యాలయ పని దినలలో మాత్రమే ఉంటుందని తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేసిన, రాత్రి సమయాల్లో రవాణా చేసిన సంబంధిత వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జప్తు చేస్తామని అన్నారు.



## పాత కక్షలు నేపథ్యంలో హత్య

**- నిందితునికి జీవిత ఖైదు, 5000 /- రూపాయల జరిమాన**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పాత కక్షల నేపథ్యంలో పక్కా ప్రణాళికతో హత్యకు పాల్పడిన వ్యక్తికి జగిత్యాల జిల్లా జడ్జి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లపాటి రాజేశ్వర్ అదే గ్రామానికి చెందిన బెల్లాల ఏ పల్లె పోశెట్టీ కి మద్యలో పాత కక్షలు ఉండేవి . విటిని మనుసులో పెట్టుకొని బార్లపాటి రాజేశ్వర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితుడు ఆయన పల్లె పోశెట్టీ ఒంటరిగా ఉన్న బార్లపాటి రాజేశ్వర్ ను తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన బార్లపాటి రాజేశ్వర్ మెట్పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. మృతుని బార్య పద్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు బెల్లాల ఏ పల్లె పోశెట్టీ ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి నీలమ నిందితుని కి జీవిత ఖైదు పాటు 5000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్ , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ వెంకట్ రావు, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## శాసనమండలి చైర్మన్ దృష్టికి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తమ సర్వీస్ ను క్రమబద్ధీకరించి మినిమం టైం స్కేల్ ప్రకటించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేసి,చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకో వాలనే ప్రధాన డిమాండ్లుగా గత 21 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరివింపజేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కోరినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్,జిల్లా అధ్యక్షులు మల్కల కుమార్ ప్రకటించారు.నల్లగొండ జిల్లాలో జరుగుతున్న యుటిఎఫ్ విద్యా వైజ్ఞానిక సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరైన మండలి చైర్మన్ మాట్లాడ ుతూ ప్రభుత్వం పది వేలకు పైచిలుకు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసిం దని,విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిందని పెంచిందని,అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక సౌకర్యాలు కల్పించిన విషయాన్ని ప్రస్తావించారని తెలిపారు.సమగ్ర ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మండలిలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎస్ యుటిఎఫ్ కట్టుబడి ఉందని, మహాసభల్లో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి అందజే స్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జావేద్ తెలిపారు.చైర్మన్ ను కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్ కౌర్,జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మరియు రేవోజు స్వామి, సంధ్యారాణి ఉన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- రాయికల్ ఎస్సై సుధీర్ రావు**

**సూర్య,రాయికల్**



నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు ఆనందంగా,ప్రశాంతంగా జరుపుకోవాలని రాయికల్ ఎస్సై సుధీర్ రావు అన్నారు.రాయికల్ పాత్రికేయు లతో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 రోజున,నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళ్ళు చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు చేపడుతామన్నారు.డిసెంబర్ 31న అర్ధరాత్రి రోడ్ల పైన కెకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్య నేరమని, మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేపడుతామన్నారు.అంతే కాకుండా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించి వాహనం నడిపి అపాయాన్ని కొని తెచ్చుకొని,మిమ్మల్ని నమ్ముకున్న,మీ మీద ఆధార పడ్డ వారి జీవితాలను నాశనం చేసుకొవద్దని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా జరుపుకోవాలని యువతకు సూచించారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీచేసిన డిఎస్పి

**సూర్య కోరుట్ల**



జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం కోరుట్ల సర్కిల్ ఆఫీసు ను,పోలీస్ స్టేషన్ ను మెట్పల్లి డిఎస్పి ఏ .రాములు తనిఖీ చేశారు.సర్కిల్ లోని గ్రేవ్ ఫైల్ త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని తెలిపిపారు. అదే విధంగా సర్కిల్ పరిధిలో గల మూడు పోలీస్ స్టేషన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ సజావుగా డ్యూటీల నిర్వహణ జరిగే విధంగా చూడాలని సూచించినారు. సర్కిల్ ఆఫీస్ నిర్వహణ బాగా ఉన్నది అని స్థానిక సీఐ సురేష్ బాబుని డిఎస్పి అభినందించారు. అలాగే స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డులు, సిబ్బంది ఆర్టికల్స్ పరి శీలించి, కేసుల పురోగతి గురించి అడిగి తెలుసు కున్నారు. సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఏ సమయంలో స్టేషన్కు వచ్చినా న్యాయం అందేలా చూడాలన్నారు. బాధితులు తీసుకువచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచొద్దన్నారు. పెండింగ్లో ఉంటే అందుకు సంబంధించిన సమాచారం బాధితులకు తెలియపర్చాలన్నారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీల కదలికపై నిఘా ఉంచాలన్నారు. డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలన్నారు. రాబోయే నూతన సంవత్సరంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐ సురేష్ బాబు , ఎస్సై లు %ూ%. శ్రీకాంత్, %ూ%. రామచంద్రం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యోగా జట్టుకు అభినందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 31 నుండి జనవరి 2 వరకు సరూర్నగర్ లో జరుగు రాష్ట్రస్థాయి సీఎం కప్ యోగ పోటీలలో పాల్గొను జిల్లా జట్టును జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ అభినందించినారు. ఈ పోటీలలో జట్టు క్రీడాకారులు అత్యున్నత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని కోరినారు. తెలంగాణ యోగ అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణు కుమార్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శంకరయ్య యోగా కోచులు రామకృష్ణ మల్లిక ఆనంద కిషోర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు అభినందించారు.

## లింగాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఆమ్లెట్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని చొప్పరి శ్రీనివాస్, బుద్ధార్తి శ్రీనివాస్ ఎంపీడీవో జీ లలిత కు వినతి పత్రం సమర్పించారు. నాగారం గ్రామపంచాయతీ పరిధిలో గల లింగాలలో 800 మంది ఓటర్లు కలరని, మండలంలోని అతిపెద్ద రెవెన్యూ గ్రామమని పేర్కొన్నారు. దాదాపు 1300 జనాభా కలదని వినతిపత్రంలో తెలిపారు. కావున పరిపాలన సౌలభ్యం కోసం చిన్న గ్రామపంచాయతీ ఏర్పాట్లు భాగంగా లింగాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయగలరని కలెక్టర్ ను కోరుతామని పేర్కొన్నారు.

# మండల స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్

**సూర్య,ఇల్లంతకుంట**

మండల వనరుల కేంద్రంలో సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఇల్లంతకుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు,కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులకు భావి భారత పౌరులను తీర్చిదిద్దడం లో సోషల్ స్టడీస్ ఆవశ్యకతపై జడ్.పి.హెచ్.ఎస్. ఇల్లంతకుంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు. ఎం ప్రేమలత. వివరించి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలల(ఎమ్)విభాగంలో జి అమిత (జడ్పీహెచ్ఎస్ గాలిపల్లి), జి .భావన(జెడ్ పి హెచ్ ఎస్ దాచారం) బి . దయాసాగర్ (జడ్పీహెచ్ఎస్ గాలిపల్లి), 2) మోడల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్(ఎమ్)



విభాగంలో (పీహెచ్ఎంఎస్) రహీంఖాన్ పేట్ పాఠశాలకు చెందిన. సిహెచ్ శ్వేతారెడ్డి, కే . దివ్య వి . వర్షిణి అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో మెదటి మూడు స్థానాలు పొందారు. గెలుపొందిన పాఠశాలల విద్యార్థులను జనవరి 4వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే సోషల్ టాలెంట్ టెస్ట్కు పంపనున్నట్లు మండల విద్యాధికారి సి,హెచ్.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు, మెరిట్ సర్టిఫికెట్స్ ను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు. ఎం .ప్రేమలత. చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి కే . రాజకుమార్,సోషల్ ఫోరమ్ మండల బాధ్యులు పి . అనిల్ కుమార్,కే . రమేష్,మండలంలోని సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరవడం హర్షణీయం

**- రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ గ్రామాల అభివృద్ధి కొరకు 2 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రూరల్ మండలాధ్యక్షులు వాకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వేములవాడ రూరల్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు రెండు కోట్ల నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బాలసాని శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అధిల్, రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, మాజీ సర్పంచ్ మల్లేశం, కైలాసం, నర్సయ్య,శ్రీనివాస్ తోపాటు తదితరులు ఉన్నారు.

## వీర్నపల్లిలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, వీర్నపల్లి**




వీర్నపల్లి కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు రాహుల్, ప్రవీణ్, షణ్ముఖ శ్రీ, నందిని, ప్రేమ్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రా నికి చెందిన పి.కృష్ణ రూ.100000, బి.శిరీషకు రూ.250000ల ఎల్ఓసిలను మంజూరు చేసిన ప్రభుత్వం.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు.

## సనుగుల పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల ప్రాథ మిక పాఠశాలను సోమవారం మం డల విద్యాధికారి వినయ కుమార్ ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఆధ్వర్యంలో సందర్శించారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ అన్నారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా డాక్టర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ 8వ కాలనీలోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ మాట్లాడుతూ రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని మనుధర్మ శాస్త్రాన్ని ప్రజల్లోకి తీసుకు రావడానికి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత చేస్తున్నారని అన్నారు. హోంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ డివిజన్ కార్యదర్శి ఈ.మేరీ, డివిజన్ అధ్యక్షురాలు కుందారపు శారద, నాయకులు టి.రాములు, కార్యదర్శి దుర్గం లక్ష్మి ,ఎం.లింగయ్య, అనసూర్య, పసుపుల శ్రీనివాస్, కే.బాబు, యు.పద్మ, భాగ్యలక్ష్మి, ఎం.లక్ష్మి, సంజీవ్, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**- సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలందరూ సంతోషంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రజలు మద్యం తాగి ఎవరు కూడా రోడ్ల మీదికి రావద్దన్న ఆయన, తమతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం, అతిగా శబ్దాలు వచ్చే సైలెన్సర్లతో హంగామా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి పటిష్ట బందోబస్తు ఉంటుందని, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని ఆయన వెల్ల డించారు. రాత్రి 12 గంటలలోపే డిజె సౌండ్స్ ఆపేయాలని లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. వైన్సులు, బార్లు వారికి ఇచ్చిన సమయంలోపే మూసి వేయాలని,పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించి నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. సిరిసిల్ల పట్టణ ప్రజ లందరికీ ముందస్తుగా సీఐ కృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హాజీపూర్ తండా జగదాంబ మాత ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవం

**సూర్య,ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సోమవారం తాండవాసులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సభావట్ రెడ్డి,ఉపాధ్యక్షులు సభావత్ నరేష్, కోశాధికారులుగా సభావట్ జీవన్, సభావత్ సంగారం, కార్య దర్శులు లూనావత్ రామచందర్, సభావత్ దేవి సింగ్, ప్రధాన కార్యదర్శిలు సభావాత్ రవి, సభావత్ మున్యా,పూజ కార్యదర్శి సభావత్ గణేష్, ప్రచార కమిటీ సభ్యులు సభావత్ కుమార్, మోడ్రేచ్ శ్రీను,కడవాత్ వినోద్, సలహా కమిటీ సభ్యులు సభావట్ కిషన్, సభావాట్ సురేందర్, సభావట్ శంకర్, లూనావత్ లాలు, సభావట్ సర్దార్, సభావట్ దేవులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. భక్తుల కోసం ఆలయంలో మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తా మని, రాబోయే రోజుల్లో ఆలయానికి ఓ ప్రత్యేక స్థానం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తను వంతు సహాయ సహకారాలు,అందిస్తానని పేర్కొన్నారు.అనంతరం కమిటీ సభ్యులకు తాండవాసులు అభినందించారు.

## గోమాతను కసాయి వాళ్ళకి ఇచ్చి బలి చేయొద్దు

**-విశ్వహిందూ పరిషత్ సంఘటన మంత్రి వినోద్ కుమార్**

**సూర్య,లింగంపేట్**



గోమాతలను కసాయి వాళ్ళకి ఇచ్చి బలి చేయవద్దని విశ్వహిందూ పరిషత్ సంఘటన మంత్రి వినోద్ కుమార్ అన్నారు.ఆయన సోమవారం లింగం పేట్ మండలంలోని ముంబాజిపేట్ తండాలో తాండ నాయకుడు నరేష్ ఆధ్వర్యంలో భవాని మాత ఆలయం నందు భవాని మాత,సేవలాల్, గోమాతలకు ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హిందూ ఆరాధ్య దైవమైన గోమాత ముక్కోటి దేవతలు కలిగినటు వంటిదని పేర్కొన్నారు.గోమాత సర్వరోగ నివారణ యంత్రం లాంటిదని మనలో ఉన్నటువంటి ప్రతి ఒక్క జబ్బు నివారణ గోమాత పాలు, పంచ కమని పేర్కొన్నారు.అడవికి వెళ్ళి మూలికలను మేసొచ్చి తను ఇచ్చేటటువం టి పాలు,పంచకంలో ఔషధ గుణాలు ఉన్నాయన్నారు. అలాంటి గోమాత తల్లిని కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందన్నారు.గోమాతను ప్రతి ఒక్కరు పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండ వాసులు వేణు నాయక్,బలరాం,సాంల, మంజ దేవిసింగ్,చందర్,బాబు,దేవిసింగ్, బద్యా నాయక్,తదితరులున్నారు.

## సీసీ రోడ్లకు నిధుల మంజూరు

**సూర్య, రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కిసాన్ సెల్ అధ్యక్షులు జుకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ టౌన్ అధ్యక్షులు బెస్త చంద్రం మాట్లాడారు. డిసెంబర్ 12న బీసీ కాలనీలో సీసీ రోడ్ల మరమ్మతుల కోసం గ్రామపంచాయతీ ద్వారా తీర్మానాలు చేసి, ప్రభుత్వ సలహాదారులకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ అభ్యర్థనకు స్పందనగా, సీసీ రోడ్ల కోసం రూ. 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటిక బాలాజీ, మాజీ వార్డ్ సభ్యుడు ఇమ్రాన్ అలీ, ఎన్ఎయుఎస్ఐ మండల అధ్యక్షుడు జమీల్, గ్రామ యువజన అధ్యక్షుడు ముస్తాక్ అలీ, బీసీ సెల్ అందాల సురేష్, గ్రామ ఉపాధ్యక్షుడు మేకల నర్సింలు, పందుల స్వామి, దొబ్బల భీమయ్య, కొలుపుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**సూర్య, రాజంపేట**



కామారెడ్డిలోని సత్య గార్డెన్లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్న అంటే నేను ఉన్న అన్న వ్యక్తి, ప్రముఖ ఉద్యమకారుడు ఎంజి వేణుగోపాల్ గౌడ్ కుమారుని వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో కామారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కంకణాల రమేష్, రాజంపేట మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు కంకణాల మొగిలయ్య, కామారెడ్డి జిల్లా గో సంరక్షణ అధ్యక్షులు కంకణాల రాజు, సీనియర్ నాయకులు కంకణాల జగన్ పాల్గొన్నారు.